Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
15-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 5

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## 'నన్ను అరెస్ట్ చేస్తారా.. చేస్కోండి': కేటీఆర్



నేను ఏ తప్పు చేయలే .. అందుకే నేను భయపడను. ఈ రేస్ అయినా ఇంకేదైనా. అరెస్టు చేసుకుంటే చేసుకో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. గురువారం రాష్ట్ర రాజకీయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

**చిట్‌చాట్‌లో కేటీఆర్ ఏమన్నారంటే..**

ఎస్పీ నారాయణ రెడ్డి కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల్ని వదిలేసి బీఆర్ఎస్ శ్రేణుల్ని కొట్టారు. దీనిపై మేధావులు ఎవరు మాట్లాడలేదు. పోలీసుల తీరు సరిగా లేదు. పోలీసులు వైఫల్యం ఉంది. ఇంటిజెన్స్ వ్యవస్థ అట్టర్ ఫ్లాప్ అయింది. రేవంత్‌రెడ్డి సైన్యంలా పరిస్థితి తయారైంది. రైతులు,బీఆర్ఎస్ శ్రేణుల్ని ఉగ్రవాదుల్ని అరెస్ట్ చేసినట్లు చేస్తున్నారు. నేను ఊరుకోను. రేవంత్ రెడ్డి నీ సంగతి తేలు. లగచర్ల బాధితులను

(మిగతా 2వ పేజీలో)



## నాణ్యత లేకుంటే జైలే!: సీఎం రేవంత్

హాస్టళ్లకు సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు సీఎం హెచ్చరిక

గురుకులాల్లో నాసిరకం భోజనం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటోంది

సివిల్ సర్వెంట్లు వారానికి రెండు రోజులు పాఠశాలలకు వెళ్లాలి

ప్రజా ప్రతినిధులు కూడా పాఠశాలలకు వెళ్లి భరోసా కల్పించాలి

కులగణనపై తప్పుడు ప్రచారాన్ని విద్యార్థులు తిప్పికొట్టాలన్న సీఎం

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ వసతి గృహాలకు నాసిరకం బియ్యం, కూరగాయలు సరఫరా చేస్తే కాంట్రాక్టర్లతో ఊచలు లెక్కబెట్టిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కలుషిత ఆహారం సరఫరా చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ గురుకులాల్లో నాసిరకం భోజనం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటోందని, దీన్ని దృష్టిలో ఉంచుకునే కేటాయింపులు పెంచామని తెలిపారు. విద్యార్థి నులకు కాస్మెటిక్ చార్జీలు సకాలంలో చెల్లిస్తున్నామన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులు ఆపి అయినా, విద్యార్థులకు ఇవ్వాల్సిన మొత్తాన్ని గ్రీన్ చానల్ ద్వారా సకాలంలో ఇవ్వాల్సిందిగా ఆదేశించామన్నారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఉన్నతాధికారులు వారానికి రెండుసార్లు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లాలని సూచించారు. ఈ ఆదేశాలను నిర్లక్ష్యం చేసే వారికి భవిష్యత్ ప్రయోజనాల్లో ప్రాధాన్యత ఇవ్వబోమని

(మిగతా 2వ పేజీలో)

## ఏపీ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఎన్నిక

కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపిన అయ్యన్న, చంద్రబాబు, పవన్

రఘురామను అభినందించిన కూటమి ఎమ్మెల్యేలు



లక్కీ పర్సన్ అంటే రఘురామకృష్ణరాజు అనే చెప్పాలి. గతంలో ఎంపీ అయి ఉండి, నియోజకవర్గంలో అడుగుపెట్టలేనంతగా తీవ్ర సమస్యలను ఎదుర్కొని, మొన్నటి ఎన్నికల్లో ఎంపీ టికెట్ వస్తుందో రాదో తెలియకుండా, చివరికి ఎమ్మెల్యే టికెట్ పై పోటీ చేసి... గెలుపొంది... నేడు ఏకంగా డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికయ్యారు. అంతకంటే భాగ్యం ఏమిటంటే... రఘురామను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వంటి హేమాహేమీలు చైర్ వద్దకు సగౌరవంగా తీసుకునివెళ్లి కూర్చోబెట్టారు. వారి వెంట బీజేపీ తరఫున విష్ణుకుమార్ రాజు కూడా ఉన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు చైర్ లోంచి లేచి రఘురా మను కూర్చోబెట్టారు. ఏపీ అసెంబ్లీ ఉప సభాపతిగా ఎన్నికైన రఘురామ నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు చంద్రబాబు, పవన్, అ య్యన్న శుభాకాంక్షలు తెలిపారు. ఇతర కూటమి ఎ మ్మెల్యేలు చైర్ వద్దకు వెళ్లి రఘురామకు అభినందనలు తెలిపారు. అంతకుముందు, చైర్ వద్దకు వెళ్లే క్రమంలో రఘురామ... చంద్రబాబుకు పాదాభివం దనం చేసి కృతజ్ఞతలు తెలిపారు. పవన్ ను ఆత్మీ యంగా హత్తుకుని హర్షం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర

**లగచర్ల ఘటనలో ఎవరినీ ఉపేక్షించం**

**రైతుల ముసుగులో అధికారులపై బీఆర్ఎస్ ప్రేరేపిత దాడి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్ర జరుగుతోందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. అధికారం కోల్పోయిన అక్కసుతో అమాయక రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకొనేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. చిల్లర, అవకాశవాద, కుట్రపూరిత రాజకీయాలతో మనుగడ సాగించలేరనే విషయాన్ని బీఆర్ఎస్ గుర్తించాలని, పార్టీ ఉనికి కోసం అమాయక రైతులను బలిపెట్టొద్దని గురువారం ఒక ప్రకటనలో ఆ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. లగచర్ల ఘటనలో ఎవరినీ ఉపేక్షించబోమని, చట్టం తన పని తాను చేసుకుంటూ వెళుతుందన్నారు. జిల్లా కలెక్టర్‌తోపాటు అధికారులపై దాడికి పాల్పడడం హేయమైన చర్య అని విమర్శించారు. కలెక్టర్‌పైనే హత్యకు భారీగా కుట్ర పన్నారని, రైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు

(మిగతా 2వ పేజీలో)

## మండలిలో మంటలు

### బడ్జెట్‌పై చర్చ సందర్భంగా రచ్చరచ్చ

అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం

జగన్ వల్లే ఆర్థిక వ్యవస్థ కుదేలు: యనమల

గత ప్రభుత్వంలో సభ్యులను మాట్లాడనివ్వలేదు

వైసీపీ ఒప్పుకొంటే అదే సంప్రదాయం పాటిద్దాం: పయ్యావుల

వైసీపీ అవకతవలు సరిచేసి.. రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నాం: అనిత



అమరావతి, నవంబరు 14 : శాసనమండలిలో గురువారం బడ్జెట్‌పై చర్చ సందర్భంగా అధికార కూటమి సభ్యులు, ప్రతిపక్ష వైసీపీ సభ్యుల మధ్య మాటల మంటలు చెలరేగాయి. ఇరుపక్షాల మధ్య ప్రతి అంశంలోనూ వాగ్యుద్ధం చోటుచేసుకుంది. ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నించిన వైసీపీ సభ్యులకు మంత్రులు, కూటమి సభ్యులు దీటుగా బదులిచ్చారు. అసత్యాలు, అబద్దాలు మాట్లాడుతూ సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. సభ సంప్రదాయాలు మార్చాలని బొత్స సూచించడంతో 'గత ఐదేళ్ల రికార్డులు తీసి అప్పుడు ఏ సంప్రదాయాలు పాటించారో వాటిని పాటిద్దామా..?' అంటూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ సభ్యులు, వరుదు కల్యాణి, కుంభా రవిబాబు.. సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన

(మిగతా 2వ పేజీలో)



## కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు ముందడుగు

నిర్మాణానికి 950 ఎకరాల భూమి గుర్తింపు

పది రోజుల్లో ఏఏఐ ప్రీ ఫీజిబులిటీ అధ్యయనం

వరంగల్ తరహాలో భారీ విమానాశ్రయ నిర్మాణం

పెద్ద విమానాలు సైతం దిగేలా రన్‌వే

రాష్ట్రంలో మూడో విమానాశ్రయానికి వేగంగా అడుగులు

హైదరాబాద్: వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి రన్‌వేతో పెద్ద విమానాశ్రయాన్ని నిర్మించేందుకు చకచకా ఏర్పాట్లు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. ఆ పనులు ప్రారంభమయ్యేనాటికి రాష్ట్రంలో మూడో విమానాశ్రయ నిర్మాణ ప్రక్రియను కూడా కొలిక్కి తేవటానికి చర్యలు ప్రారంభించాయి. హైదరాబాద్, వరంగల్ విమానాశ్రయాల తర్వాత మూడో విమానాశ్రయాన్ని కొత్తగూడెంలో నిర్మించాలని నిర్ణయించాయి. ఇది కూడా రాష్ట్రంలో కీలక విమానాశ్రయంగా మారుతుందని భావిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, దాన్ని వెంటనే మంజూరు చేసి పనులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖను కోరింది. ఆ శాఖ కూడా సానుకూలంగా స్పందించింది. దీంతో వరంగల్ తరహాలో దీన్ని కూడా వేయి ఎకరాల్లో నిర్మించేందుకు ప్రాథమిక కసరత్తు మొదలైంది.

**పది రోజుల్లో సర్వేకు ఏఏఐ బృందం**

విమానాశ్రయం కోసం గుర్తించిన ప్రాంతానికి సంబంధించి గత పదేళ్ల

(మిగతా 2వ పేజీలో)

## 23న హేమంత్ అండ్ కంపెనీకి వీడ్కోలే

**కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టీకరణ**

**జార్ఖండ్ నుంచి చొరబాటుదార్లను తరిమేస్తామని హామీ**



దుమ్రీ: జార్ఖండ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అండ్ కంపెనీకి ఈ నెల 23న బీజేపీ వీడ్కోలు పలకడం ఖాయమని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. జార్ఖండ్‌లో కి అక్రమ చొరబాట్లను హేమంత్ ప్రభుత్వం ప్రోత్సహించిందని ఆరోపించారు. చొరబాటుదార్లు ఇక్కడి గిరిజనుల బిడ్డలను వివాహాలు చేసుకున్నారని, వారి భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి చొరబాటుదార్లను బయటకు తరిమికొడతామని,




## 'నన్ను అరెస్ట్ చేస్తారా.. చేస్కోండి': కేటీఆర్

ఢిల్లీకి తీసుకుపోయి.. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయిస్తా. నేను ఏ తప్పు చేయలే.. అందుకే నేను భయపడను. ఈ రేస్ అయినా ఇంకేదైనా. అరెస్టు చేసుకుంటే చేసుకో. మీలాంటి వాళ్ళను చాలా మందిని చూశా. నీ కుర్చీ కాపాడుకో. ఎన్ని రోజులు ఉంటావో. ఉత్తమ్, భట్టీ నీ కుర్చిలో కూర్చుంటారు. బాంబులు పేల్చేది నీ మీదనే.. మీ పార్టీలోనే. మూసీ కోసం రేవంత్ కొత్తగా చేసిందేమీ లేదు. డబ్బు దండుకోవడమే. డీపీఆర్ లేకుండా రూ. లక్ష 50వేల కోట్లు ఎలా అవుతాయ్ రేవంత్. ఢిల్లీకి డబ్బులు పంపాలని ప్లాన్ చేశారు. నీ నియోజకవర్గంలో సమస్యనే పరిష్కరించలేని నువ్వు ఓ ముఖ్యమంత్రివి. నీదో కథ' అని కేటీఆర్ చిట్‌చాట్‌లో వ్యాఖ్యానించారు.

## ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్ర

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని, దీనివెనుక ఎవరున్నారో కూడా అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. రైతులు తమ సమస్యలు చెప్పుకోవడానికి, స్థానికుల సమస్యలను వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా, కుట్రపూరిత చర్యలకు పాల్పడడం దురదృష్టకరమన్నారు. రైతులకు నష్టం కలిగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని, ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వం అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొనే ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. అధికారులపై దాడి జరిగినట్టుగానే భవిష్యత్‌లో రాజకీయ నాయకులకో, ప్రజలకో జరిగితే ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. ప్రజలను కాపాడుకున్నట్టే, అధికారులను కాపాడుకోలేకపోతే పనిచేయడానికి ఎవరు ముందుకు వస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమస్య చెప్పుకోవడానికి వచ్చిన ఖమ్మం మిర్చి రైతులకు బేడీలు వేశారని గుర్తు చేశారు. ఇసుక దందాలకు అడ్డువస్తున్నారని, సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని నేరెళ్లలో దళితులను ట్రాక్టర్‌తో తొక్కించి పోలీస్‌స్టేషన్‌లో థర్డ్ డిగ్రీ ప్రయోగించి హింసించారని గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వం పెట్టిన హింసను భరించలేక 2021 జూన్ నెలలో వేములఘాట్ రైతు తూటుకూరి మల్లారెడ్డి, కూల్చివేసిన తన ఇంటిలోని కట్టెలను పోగుచేసి, దానినే చితిగా మార్చుకొని ఆత్మార్పణ చేసుకున్నాడని పేర్కొన్నారు. ఆనాటి ప్రభుత్వం పెట్టిన బాధలను భరించలేక ఏకంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. గడచిన 11 నెలలుగా ప్రతి విషయంలోనూ ప్రజాస్వామ్యయుతంగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్టు చెప్పారు.

## రాజ్యాంగ పాలనా.. రాచరికమా?

**సీఎం సోదరుడు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారు**

**బీఆర్ఎస్ మాజీ మంత్రుల ధ్వజం**

హైదరాబాద్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజ్యాంగ పాలనకు బదులుగా రాచరిక పాలన చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు మాజీ మంత్రులు విమర్శించారు. లగచర్లలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటనలో రైతులు, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్టు చేయడాన్ని ఖండించారు. మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, వి.శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రజలు చేసిన తిరుగుబాటును కుట్రగా పేర్కొంటూ.. రైతులు, విపక్ష నేతలను అరెస్టు చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. ఎంపీ డీకే అరుణను లగచర్లకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు, సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డికి మాత్రం 200 వాహనాల్లో తిరిగే స్వేచ్ఛను ఇచ్చారన్నారు. రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఫోన్‌లో మాట్లాడారనే విషయాన్ని నేరంగా చూపుతూ పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్టు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా భూములు లాక్కోవాలని చూస్తే ఉద్యమిస్తామన్నా రు. రైతులపై కేసులను ఉపసంహరించుకోవాలని, అవసరమైతే బీఆర్ఎస్ మూకుమ్మడి జైల్ భరోకు పిలుపునిస్తుందని నిరంజన్‌రెడ్డి చెప్పారు.

**అరెస్టులతో డైవర్షన్ పాలిటిక్స్**

ఎన్నికల హామీలు అమలు చేయడం చేతకాని రేవంత్‌ను బీఆర్ఎస్ నిలదీస్తుండటంతో అరెస్టులతో డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. లగచర్ల ఘటనలో కట్టు కథలు చెప్తూ.. బీఆర్ఎస్‌ను బద్‌నాం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. దాడులను ప్రోత్సహించడం బీఆర్ఎస్ విధానం కాదని, అధికారులు గ్రామాల్లో పరిస్థితులను బేరీజు వేసుకుని వెళ్లాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రేవంత్ రెడ్డిపై నమ్మకం లేనందునే కొడంగల్ ప్రజలు భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేరని ఎంపీ సురేశ్ రెడ్డి అన్నారు.

## నాపై కేసు రాజకీయ ప్రేరేపితం: పట్నం



హైదరాబాద్: వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, జిల్లా అధికారులపై దాడి ఘటనలో తన ప్రమేయం లేదని, రాజకీయ ప్రేరేపణతో తనపై కేసు నమోదు చేశారని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురు వారం ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆధారాలు లేకుండా తనపై నమోదు చేసిన కేసును, వికారాబాద్ జిల్లా కొడంగల్ కోర్టు ఇచ్చిన రిమాండ్ ఆదేశాలను కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. 'బొమ్రాస్‌పేట్ స్టేషన్‌లో నమోదైన కేసుతో నాకు ఎలాంటి సంబంధం లేదు. కేవలం నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే నన్ను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు కనీసం కారణాలను వెల్లడించలేదు. న్యాయవాదితో మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదు. పోలీసులు తూతూ మంత్రంగా దాఖలు చేసిన రిమాండ్ డైరీని ట్రయల్ కోర్టు ఆమోదించి ఉత్తర్వులు జారీ చేసింది. టీఐఐసీ కోసం భూమి కోల్పోయే బాధితులే అధికారులపై దాడి చేశారు. ఎలాంటి సాక్ష్యాలు లేకుండా, దురుద్దేశంతో, రాజకీయ కారణాలతో నమోదు చేసిన కేసులో విధించిన రిమాండ్‌ను రద్దు చేయాలి..'అని నరేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్ ఈనెల 18న విచారణకు వచ్చే అవకాశం ఉంది. కలెక్టర్, జిల్లా అధికారులపై దాడి ఘటనలో తన పాత్ర ఉందంటూ పోలీసులు కట్టు కథ అల్లారని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆదేశాలతో రైతులను దాడులకు పురికొల్పినట్లుగా తాను నేరాంగీకార ప్రకటన ఇచ్చానని పోలీసులు చెబుతున్నట్లు తెలిసిందన్నారు. చర్లపల్లి జైల్లో ఉన్న నరేందర్‌రెడ్డి.. ఈ మేరకు గురువారం తన న్యాయవాదుల ద్వారా కొడంగల్ కోర్టును ఉద్దేశించి అఫిడవిట్ పంపించారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న తనను పోలీసులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బలవంతంగా వికారాబాద్ పోలీసు శిక్షణ కేంద్రానికి తీసుకెళ్లి నిర్బంధించినట్లు తెలిపారు.

# నాణ్యత లేకుంటే జైలే!: సీఎం రేవంత్



చెప్పారు. ప్రజా ప్రతినిధులు కూడా స్కూళ్లకు వెళ్లాలన్నారు. కుల గణనపై కొంతమంది కుట్ర చేస్తున్నారని, దీన్ని విద్యార్థి లోకం సమర్థవంతంగా తిప్పికొట్టాలని కోరారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో గురువారం బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జిల్లాల నుంచి వచ్చిన బాలలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు.

**ప్రభుత్వ స్కూళ్లపై విశ్వాసం పెంచాలి**

'ప్రభుత్వ స్కూళ్ల ప్రతిష్ట దెబ్బతింటోంది. గత ప్రభుత్వ హయాంలో ఐదు వేల పాఠశాలలు మూతపడ్డాయి. రాష్ట్రంలో 26 లక్షల మంది ప్రభుత్వ స్కూళ్ళల్లో చదువుతుంటే, 36 లక్షల మంది ప్రైవేటు స్కూళ్ళకు వెళ్తున్నారు. అన్ని సౌకర్యాలున్నా, అర్హులైన టీచర్లు ఉన్నా ఈ పరిస్థితి ఎందుకుందో ఆత్మ విమర్శ చేసుకోవాలి. కలెక్టర్లు, ఎస్పీలు స్కూళ్లకు వెళ్లాలి. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ పరిధిలోని ప్రభుత్వ స్కూళ్ళకు వెళ్ళాలి. విద్యార్థుల్లో విశ్వాసం కల్పించాలి. రెసిడెన్షియల్ స్కూళ్ళలో సన్న బియ్యంతో అన్నం పెట్టాలి. అందుకే రైతులకు రూ.500 బోనస్ ఇస్తున్నాం..'అని ముఖ్యమంత్రి చెప్పారు.

**విద్యా రంగానికి పెద్దపీట**

'విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. 20 వేలమంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 35 వేలమంది టీచర్ల బదిలీలు పూర్తి చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. ప్రభుత్వ స్కూళ్ళకు ఉచిత విద్యుత్ ఇచ్చాం. వర్సిటీలకు వీసీలను నియమించాం. త్వరలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేస్తాం. విద్యారంగంలో విప్లవాత్మక మార్పుల కోసం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశాం. గత సీఎం మనవడి కుక్క చనిపోతే డాక్టర్‌ను జైల్లో పెట్టారు. విద్యార్థులు చనిపోతే కనీసం కన్నీరు కూడా పెట్టలేదు..'అని రేవంత్ అన్నారు. 'తెలంగాణకు విద్యార్థులే పునాదులని, తమ ప్రభుత్వం చేకూర్చే ప్రయోజనాలను అందరికీ తెలియజెప్పాల్సిన బాధ్యత వారిదేనని అన్నారు. భవిష్యత్‌లో ఎలాంటి వ్యసనాలకు బానిసలం కాబోమని, ఉన్నత విద్యలో రాణిస్తామని ప్రమాణం చేయాలని బాలలను సీఎం కోరారు. చదువులోనే కాదు.. క్రీడల్లో రాణించినా ఉద్యోగాలు ఇస్తామని సీఎం ప్రకటించారు.

**కుల గణన మెగా హెల్త్ చెకప్ లాంటిది**

'కులగణనను అడ్డుకునేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి. తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ఇది సమాజానికి మెగా ఆరోగ్య పరీక్ష వంటిది. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందాలన్నా, సామాజిక న్యాయం జరగాలన్నా, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అన్ని వర్గాలకు పెరగాలన్నా, నిధుల కేటాయింపు జరగాలన్నా కుల గణనే కీలకం. కులగణన ఆధారంగా భవిష్యత్తులో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అందుబాటులోకి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. దీనిద్వారా ఎవరి ఆస్తులూ లాక్కోవడం జరగదు. సంక్షేమ పథకాలు అందకుండా పోవడం అంటూ ఉండదు. విద్యార్థులు కూడా కులగణన వివరాలు అందరికీ అర్థమయ్యేలా చెప్పాలి..'అని రేవంత్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్లానింగ్ బోర్డు చైర్మన్ చిన్నారెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యా డైరెక్టర్ నర్సింహారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ పుస్తకాన్ని, తెలంగాణ విద్యా ప్రగతి సూచించే పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులకు పారితోషికం అందజేశారు

**'21 ఏళ్ళకే పోటీ చేసే హక్కు'తీర్మానం చేయండి**

ఎస్‌సీఈఆర్‌టీలో గురువారం జరిగిన అండర్ 18 విద్యార్థుల నమూన అసెంబ్లీ సమావేశ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజకీయాల్లో పోటీ చేసే వయసును 25 ఏళ్ళ నుంచి 21 ఏళ్ళకు తగ్గించాలని, ఈ విధంగా చేసిన మాక్ అసెంబ్లీ తీర్మానాన్ని రాష్ట్రపతికి పంపాలని సూచించారు. రాష్ట్ర అసెంబ్లీలోనూ ఈ మేరకు తీర్మానం ప్రవేశపెట్టాలని సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబుకు సూచించారు. ఓటు హక్కుకు అర్హత 21 ఏళ్ళుగా ఉన్నప్పుడు ఎన్నికల్లో పోటీ చేసే హక్కు 25 ఏళ్లకు లభించేదని, ఇప్పుడు ఓటు హక్కుకు అర్హత 18 ఏళ్ళకు తగ్గింది కాబట్టి పోటీ చేసే వయసును కూడా 21 ఏళ్ళకు తగ్గిస్తే ఎక్కువమంది యువత రాజకీయాల్లోకి వస్తారని సీఎం పేర్కొన్నారు.

# మండలిలో మంటలు

హామీలు నెరవేర్చలేదని, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వడం లేదని ఆరోపించడంతో.. 'అసత్యాలు చెప్పొద్దు.. ఇప్పటికే సూపర్ సిక్స్‌లో కొన్ని అమలు చేశాం. మిగిలినవి కూడా అమలు చేసి తీరుతాం' అని కూటమి సభ్యులు స్పష్టం చేశారు. 'జగన్.. మద్యపాన నిషేధం అన్నారు.. వారంలో సీపీఎస్ రద్దు అన్నారు.. ఐదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేదు..?" అని నిలదీశారు. బడ్జెట్‌పై చర్చంతా అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధంగా సాగడంతో.. చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

**జగన్ హయాంలో ఆర్థిక వ్యవస్థ పతనం..: యనమల**

బడ్జెట్‌పై చర్చ సందర్భంగా గత జగన్ ప్రభుత్వం రూ.14 లక్షల కోట్లు అప్పులు చేసిందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. జగన్ హయాంలోనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కొలాప్స్ అయిందని విమర్శించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అప్పులు ఎలా పెంచారో కాగ్ రిపోర్టు స్పష్టం చేసిందన్నారు. తాను చేసిన అప్పులపై జగన్ సొంత పత్రికలో ఘనంగా చెప్పుకున్నారన్నారు. కాగ్ అభ్యంతరాలకు జగన్ ప్రభుత్వం ఎందుకు సమాధానం చెప్పలేకపోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.14లక్షల కోట్లు అప్పు చేసి.. ఆ మొత్తాన్ని దే నికి ఖర్చుపెట్టారో ఎక్కడా స్పష్టంగా చెప్పలేదన్నారు. గత ప్రభుత్వానికి సంబంధించి ప్రస్తుతం రూ.1.30 లక్షల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ బిల్లులు మొత్తం అప్పుల కిందకే వస్తాయని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం సంపద సృష్టించకపోగా.. రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని పరిస్థితి తెచ్చిందన్నారు. ఆ గుంతలు పూడ్చడానికి తాము డబ్బులు ఇవ్వాల్సి వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ చితికిపోవడానికి ప్రధాన కారణం వైసీపీ ప్రభుత్వమేనని, ఏడాదికి రూ.50వేల కోట్లు వడ్డీలు కట్టాల్సిన దుస్థితి తెచ్చిందని మండిపడ్డారు. గత ఐదేళ్లలో ఆర్థిక వృద్ధి రేటు −4.2గా నమోదైందని, గ్రోత్ రేట్ నెగిటివ్ ఉన్నప్పుడు రెవెన్యూ ఎప్పటికీ పెరగదని చెప్పారు. ఈ వ్యవస్థను గాడిన పెట్టేందుకు కొంత సమయం పడుతుందన్నారు. వృద్ధి రేటును −4.2 నుంచి 15 శాతానికి పెంచడమే లక్ష్యంగా చంద్రబాబు పని చేస్తున్నారని చెప్పారు.

**సర్వనాశనం చేసింది వైసీపీ ప్రభుత్వమే: పయ్యావుల**

మండలిలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం నడిచింది. వైసీపీ సభ్యులు మాట్లాడుతున్నప్పుడు మంత్రులు పదేపదే అడ్డుపడుతున్నారంటూ బొత్స వ్యాఖ్యానించారు. సభ్యుల ప్రసంగం తర్వాతే మంత్రులు సమాధానమివ్వాలని.. లేదా ప్రొసీజర్లు మార్చాలని సూచించారు. ఈ సూచన పట్ల పయ్యావుల ఘాటుగా స్పందించారు. "గత ఐదేళ్లలో బొత్స మంత్రిగా ఉన్నప్పుడు పాటించిన సాంప్రదాయం పాటిద్దామా?" అని ప్రశ్నించారు. తాము ప్రతిపక్షంలో ఉండగా మంత్రులు తరచూ అడ్డుపడేవారని, సభ్యులు మాట్లాడితే.. అధికార పార్టీ సభ్యులు ఎదురు దాడి చేసేవారని గుర్తుచేశారు. 'గత ఐదేళ్లలో సభలో ఎలాంటి సంప్రదాయాలు పాటించారో చూద్దాం. వైసీపీ సభ్యులు ఒప్పుకుంటే అదే సంప్రదాయాలు పాటిద్దాం' అన్నారు. వైసీపీ సభ్యులు చెప్పే అసత్యాలు లైవ్‌లో ప్రజల్లోకి వెళుతున్నాయి కాబట్టే తాము జోక్యం చేసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని సర్వనాశం చేసింది వైసీపీ ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఈలలు, కేకలు వేయించుకునేందుకు పబ్లిక్‌లో మాట్లాడినట్టు.. వైసీపీ సభ్యులు సభలో మాట్లాడతామంటే కుదరదన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేలా మాట్లాడితే తమకు అభ్యంతరం లేదన్నారు. వైసీపీ సభ్యులు హుందాగా వ్యవహరించాలన్నారు. రన్నింగ్ కామెంటరీలు మాట్లాడినా, ప్రభుత్వంపై బురదజల్లాలని చూసినా.. తమ సభ్యులు వెంటనే స్పందిస్తారన్నారు. తప్పులు ఉంటే చెబితే సరి చేసుకుంటామన్నారు.

**ఐదేళ్లు వదిలేసి.. ఇప్పుడు విమర్శలా?: హోంమంత్రి అనిత**

గత ఐదేళ్లు అల్లకల్లోలం చేసి వదిలేసి.. ఇప్పుడు 5నెలల ప్రభుత్వంపై వైసీపీ సభ్యులు విమర్శలు చేస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై వైసీపీ సభ్యుల మాటలకు ఆమె స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 'స్త్రీనిధి కింద మహిళలకి రూ.3,500 కోట్లు కేటాయించినా.. ఇవ్వలేదంటారా..? జగన్ పత్రికలో కథనాలను సభలో నిజాలుగా ప్రస్తావించడం విడ్డూరం. గతప్రభుత్వంలో ఉద్యోగులకు సరిగా జీతాలే ఇవ్వలేని దుస్థితి. టీఏ, డీఏ, పీఆర్సీ ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా నరకం చూపించారు. సీఎం చంద్రబాబు వచ్చిన తర్వాత ఉద్యోగులు ఒకటో తేదీన జీతాలు పొందుతున్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ఉచిత సిలిండర్ల పథకం చూసి ఓర్వలేకే ఇలా మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వ అవకతలను.. సరిచేసుకుంటూ గాడిలో పెట్టేందుకు ప్రయత్నించడం వల్లే ఆలస్యంగా బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నాం'అన్నారు.

# కొత్తగూడెం ఎయిర్‌పోర్టుకు ముందడుగు



**950 ఎకరాల భూమి గుర్తింపు**

రాష్ట్రంలో ఆరు విమానాశ్రయాలు నిర్మించాలన్న ప్రతిపాదన చాలాకాలంగా పెండింగులో ఉంది. నిజాం హయాంలో కొనసాగిన ఎయిర్‌స్ట్రిప్స్‌ను పునరుద్ధరించటంతోపాటు మరో మూడు చోట్ల గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు నిర్మించాలన్నది ప్రతిపాదన. వీటిల్లో తొలుత వరంగల్ శివారులోని మామునూరు పాత ఎయిర్‌స్ట్రిప్ ఉన్న స్థలంలో ఎయిర్‌బస్ వంటి భారీ విమానాలు కూడా దిగగలిగే రన్‌వేతో విమానాశ్రయం నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. మరో ఆరు నెలల్లో టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నారు. ఇప్పుడు దానితోపాటు కొత్తగూడెం విమానాశ్రయాన్ని కూడా అందుబాటులోకి తేవాలన్న యోచనతో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ఇక్కడ తొలుత చిన్న విమానాశ్రయాన్ని నిర్మించాలని భావించినా.. ఆ ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా వరంగల్ తరహాలో వేయి ఎకరాల్లో నిర్మించాలని ఇప్పుడు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) భావిస్తోంది. గతంలో విమానాశ్రయం కోసం పాల్వంచ సమీపంలో గుడిపాడు%−%బంగారుజాల మధ్య స్థలాన్ని ఎంపిక చేశారు. రాష్ట్రంలో విమానాశ్రయాల నిర్మాణానికి కన్సల్టెన్సీ సేవలందిస్తున్న ఏఏఐ.. ఆ స్థలం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి పనికిరాదని ఇటీవల నివేదిక సమర్పించింది. ఆ ప్రాంతంలో గుట్టలుండటంతోపాటు భూమి పొరలు కూడా నిర్మాణానికి వీలుగా లేవని పేర్కొంది. దీంతో తదుపరి ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏఏఐ అధికారులతోపాటు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడును కలిసి విమానాశ్రయ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లాల్సిందిగా కోరారు. ప్రత్యామ్నాయ స్థల సేకరణపై అధికారులతో చర్చించారు. దీనికి ఏఏఐ సమ్మతించటంతో జిల్లా కలెక్టర్‌కు ప్రత్యామ్నాయ స్థల సేకరణ కోసం ఆదేశాలిచ్చారు. దీంతో అధికారులు మూడు మండలాల పరిధిలోకి వచ్చే 950 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. కొత్తగూడెం మండలంలోని రామవరం గ్రామం, సుజాతానగర్ మండల పరిధిలోని సుజాతానగర్ గ్రామం, చుంచుపల్లి మండల పరిధిలోని చుంచుపల్లి గ్రామం పరిధిలో 950 ఎకరాల అటవీ భూములను ఎంపిక చేశారు.

వాతావరణ (మెటియోరాలాజికల్) నివేదికలు, విండ్‌రోజ్ డయాగ్రామ్ తదితర వివరాలను ఏఏఐకి అధికారులు సమర్పించారు. విమానాశ్రయ నిర్మాణానికి ఈ భూమి యోగ్యమైందో కాదో తేల్చేందుకు మరో పదిరోజుల్లో ఏఏఐ సాంకేతిక బృందం ప్రీ ఫీజిబిలిటీ స్టడీ చేయబోతోంది. అది యోగ్యమైన భూమి అని తేలితే వెంటనే అటవీ శాఖతో సమన్వయం చేసుకుని ఆ భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి ఏఏఐకి అప్పగిస్తుంది. దీనికి బదులుగా అటవీ శాఖకు మరోచోట భూమిని కేటాయిస్తారు. ఇక్కడ విమానాశ్రయ నిర్మాణం వల్ల వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు.

**ఇక్కడ కూడా పెద్ద రన్‌వే..**

వరంగల్‌లో దాదాపు 2,800 మీటర్ల పొడవైన రన్‌వేను నిర్మించనున్నారు. కొత్తగూడెంలో కూడా అలాంటి భారీ రన్‌వేను నిర్మించాలని భావిస్తున్నారు. వచ్చే 40 ఏళ్ల అవసరాలను తీర్చేలా, భారీ విమానాలు దిగగలిగే సామర్థ్యంతో ఈ విమానాశ్రయాన్ని నిర్మించనున్నట్టు తెలంగాణ ఏవియేషన్ అకాడమీ పేర్కొంది.

**ఎన్నో ఉపయోగాలు**

కొత్తగూడెం ప్రాంతంలో విమానాశ్రయ నిర్మాణం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయన్న మా ప్రతిపాదనకు అంగీకరించిన కేంద్రం.. అక్కడ విమానాశ్రయ నిర్మాణానికి సమ్మతించింది. బొగ్గు గనుల కేంద్రం, సిమెంటు పరిశ్రమల నిలయం, పారిశ్రామికంగా అభివృద్ధి చెందే ప్రాంతం..

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
3 శుక్రవారం 15-11-2024

# చెప్తావా..?చస్తావా..?

## గంజాయి అమ్ముతున్నాడనే ఆరోపణలతో అమాయకుడిపై ఆబ్కారీ పోలీసుల కర్కశత్వం

## నేను నిజంగానే తప్పు చేయలేదని ప్రాధేయపడినా..కొట్టారు భయపెట్టారు

## పిర్యాదులు అందితేనే దాడులు చేస్తారా..?ఇదెక్కడి న్యాయం

## దాడికి పాల్పడిన పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటూ కోరుతున్న ప్రజలు



చేవెళ్ళ (క్రైమ్ మిర్రర్):పోలీసుల్లో చాలా మంది న్యాయబద్ధంగా పని చేస్తూ ప్రజలకు రక్షణ కల్పిస్తుంటారు.కానీ కొందరు మాత్రం తమ ఖాకీ దుస్తుల్ని చూసుకొని రాక్షసత్వం ప్రదర్శిస్తుంటారు.తాము ఎం చేసినా చెల్లుతోందని,ఏ తప్పు చేయకపోయినా సరే,పోలీస్ దుస్తుల వెనుకున్న పైశాచికాన్ని చూపిస్తుంటారు.ఇలాంటి పోలీసుల పైశాచికం వల్లే ఓ అమాయకుడు ఆబ్కారీ పోలీస్ లాఠీ దెబ్బలతో బాధపడుతున్నాడు.వివరాల్లోకి వెళితే...రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల కేంద్రంలోని ఇండియాన్ పెట్రోల్ బంక్ ప్రక్కన ఓ వ్యక్తి కొబ్బరి బొండాలు,చిన్న కిరాణా కొట్టు పెట్టి జీవనం సాగిస్తున్నాడు.బుధవారం సాయంత్రం దుకాణాదారుడి వద్దకు ఆబ్కారీ శాఖకు చెందిన పోలీసులు చేరుకుని..గంజాయి అమ్ముతున్నాడనే ఆరోపణతో దుకాణంలో తనిఖీలు చేసి చెప్పు గంజాయి చాక్లెట్స్ ఎక్కడ దాచావో చెప్తావా. .?చస్తావా...?అన్నట్లు కొడుతూ బెదిరించినా..ఎం దొరకగా పోగా..పక్కనే రెంట్ కి ఉంటున్న తన ఇంట్లోకి తీసుకుని అక్కడ కూడా తనిఖీలు చేసినా ఫలితం శూన్యం అయింది.చివరికి ఏదో ఉహించుకుని వచ్చాం..ఏమి దొరకలేదని గుర్తేరిగి..ఆ అమాయకుడిపై ఆబ్కారీ శాఖ పోలీసులు లాఠీ జులుపించారు.నిజంగా నేనేమి తప్పు చేయలేదు,నన్నెందుకు కొడుతున్నారు సార్ అని వినమ్రంగా ప్రాధేయపడినా..కొట్టారు భయపెట్టారు చివరికి రాక్షసుడిగా ఎగబడ్డారని బాధితుడు ఆవేదన చెందుతున్నాడు.అనంతరం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో బాధితుడు కంప్లైట్ ఇచ్చిన కొద్దిసేపటికే కొందరి ప్రొత్బలంతో తల్లిదండ్రులు కంప్లైట్ ను తిరిగి వాపస్ తీసుకున్నారు.ఇదే విషయమై క్రైమ్ మిర్రర్ ప్రతినిధి స్థానిక సీఐని వివరణ కోరగా..గంజాయి తనిఖీలు చేసింది చేవెళ్లకు చెందిన ఆబ్కారీ శాఖ పోలీసులు కాదని,సిటీ స్పెషల్ టీం అంటూ సమాధానం ఇచ్చారు.ఇదిలా ఉండగా..పిర్యాదులు అందితేనే దాడులు చేస్తారా. .?ఇదెక్కడి న్యాయం అంటూ చుసిన జనాలు వాపోతున్నారు.బాదితుడిపై దాడి చేసినా పోలీసులను ఉన్నతాదికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని బాధితుడు,ప్రజలు కోరుతున్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన డాక్టర్ మచ్చ గోవర్ధన్ రావు

చిన్ననాటి పరిచయ స్మృతులు నెమరు వేసుకున్న ఇరువురు స్నేహితులు

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14 : వడ్డేపల్లి కి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మచ్చ గొవర్ధన్ రావు గురువారం నాడు మర్యాద పూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. ఆయనకు ముఖ్యమంత్రి తొ ఉన్న సాన్నిహిత్యాన్ని, స్నేహాన్ని గుర్తు చేసుకొని ఇరువురు నేతలు ఇతర నాయకులతొ కలిసి తేనేటి విందు లొ పాల్గొన్నారు. తమకు ఉన్న పరిచయాన్ని చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. కుటుంభ సభ్యులతో కలిసి కొంత సేపు సంతోషంగ గడిపారు.

## ఏ నిమిషంలో ఏమిజరుగునో...?

### జాగ్రత్తలు పాటించకుండా ప్రమాదకరంగా బండరాళ్ళను తరలిస్తున్న ట్రాక్కులు

### భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

### ట్రాఫిక్ జంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు





**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామంలో నుండి ట్రాక్కులలో పెద్ద పెద్ద బండరాళ్లు,గుండ్ల తో ఓపెన్ గా లారీలలో లోడ్ వెళ్తుంటే వాహనదారులు, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు, రావిర్యాల మంఖాలమ్మా కమాన్ నుండి సూరన్ గుట్టకు వెళ్ళే ప్రధాన రోడ్డులో ఇలా గుండ్ల లోడ్ ఓపెన్ గా పెట్టుకొని వెళ్తుంటే వెనుకాల వెళ్ళే వాహదారులు ఎప్పుడు గుండు మీద పడుతుందో నని భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామంలో నుండి వెళ్ళేటప్పుడు ప్రజలు కూడ భయం భయంతో వెళ్తున్నారు,ఎప్పుడు ప్రమాదం జరుగునోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్తున్నారు. ఓపెన్ గా ఇలా రాళ్లతో గ్రామంలో నుండి వెళ్తున్న లారీలపై స్థానిక అధికారులు,పోలీసులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.





## నాదర్గుల్లో సహకార వారోత్సవాలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) 71వ సహకార వారోత్సవాల సందర్భంగా భాగ్యనగర్ రైతు సేవ సహకార సంఘం యందు భాగ్యనగర్ రైతు సేవ సహకార బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహా రెడ్డి అధ్యక్షతన సహకార జెండా ను ఎగురవేయడం జరిగింది. సహకార సంఘాల బలోపేతానికి సహకార వారోత్సవాలు దోహదపడతాయని సహకార బ్యాంకు చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బంగారు బాబు, డైరెక్టర్లు పెత్తుల్ల పుల్లా రెడ్డి, తోట ప్రతాప్ రెడ్డి, సెక్రటరీ పిండి నారాయణ రెడ్డి, సంఘ సిబ్బంది, మర్రి వెంకటరామకృష్ణా రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో అంగన్వాడి కేంద్రంలో పలకల పంపిణీ



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రం ఎస్ సి కాలనీ ఎస్ సి కాలనీ యూత్ కాంగ్రెస్ నాయకులు గాదెపాక నాగరాజు గురువారం స్థానిక అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు బాలల దినోత్సవం సందర్భంగా తన వంతు తన శక్తి కొద్దీ సహాయం పలకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని వారి బాల్యం చదువు ఇక్కడి నుండి ప్రారంభం అవుతుందని భవిష్యత్ తరాలకు ఉపయోగ పడాలని సేవా దృక్పథంతో సహాయం చేయడం జరిగిందని అన్నారు.

## నాదర్గుల్ రోడ్డు సమస్యను పరిష్కరించండి : మాజీ ఎంపిటిసి ఏనుగు రామిరెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని బస్టాండ్ నుండి గ్రీన్ హెూమ్స్ కాలనీ కమాన్ వరకు రోడ్డు అస్తవ్యస్తంగా మారిందని ఇట్టి సమస్యని త్వరగా పరిష్కరించాలని కోరుతూ నాదర్గుల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు ఏనుగు రాంరెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ పెత్తుల పుల్లారెడ్డి, బ్యాంకు డైరెక్టర్లు తోట ప్రతాపరెడ్డి, తిరుపతి గిరి ముదిరాజ్, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, జెనిగే శ్రీశైలం యాదవ్, యాతం శ్రీధర్ యాదవ్,తోట యాదిరెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ ప్రోద్బలంతో దాడి జరిగిందని నేను చెప్పలేదు...!

### అది పోలీసుల కట్టుకథ....?

### జైలు నుంచి పట్నం నరేందర్ రెడ్డి లేఖ రూపంలో ఆరోపణలు...!






**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** లగచర్లలో కలెక్టర్,అధికారులపై దాడి ఘటనలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన విషయం తెలిసిందే.ప్రస్తుతం ఆయన చర్లపల్లి జైలులో రిమాండ్‌లో ఉన్నారు. కాగా, జైలు నుంచి పట్నం నరేందర్ రెడ్డి సంచలన లేఖ విడుదల చేశారు.పోలీసులు తన పేరుతో ఇచ్చిన రిమాండ్ రిపోర్ట్ పూర్తిగా తప్పని స్పష్టం చేశారు. కేటీఆర్ గురించి కానీ కేసు గురించి కానీ ఎలాంటి స్టేట్మెంట్ పోలీసులు తన నుంచి తీసుకోలేదని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కోర్టుకు వచ్చాక అడ్వొకేట్ అడిగితే రిమాండ్ రిపోర్ట్ ఇచ్చారని..అప్పటివరకు అందులో ఏముందో తనకు తెలియదన్నారు.కేటీఆర్ సహా ఇతర ముఖ్య నేతల ఆదేశాలతో దాడులు చేయించినట్లు పోలీసులు కట్టుకథ అల్లారని..?తాను పోలీసులకు ఎలాంటి వాంగ్మూలం ఇవ్వలేదన్నారు.రిమాండ్ రిపోర్టులో పోలీసులు చెప్పిన వాటిలో నిజం లేదని.. నా స్టేట్మెంట్ పరిగణనలోకి తీసుకుని విచారణ చేయాలని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్లోని ఎస్ ఎస్ రెడ్డి కాలనీ లో సమస్యలు తెలుసుకొని పర్యటించిన మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను మేయర్, కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి తొందర్లోనే సమస్యల పరిష్కార దిశగా పనులు చేపడుతామని రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, బాబ్జి, యాదగిరి, రామిడి కృష్ణారెడ్డి, సంరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తప్పులెన్నువారు తమ తప్పులెరుగరయా ..అని వేమన ఏనాడో చెప్పాడు. ఇది అచ్చంగా బిఆర్ఎస్ నేతలకు వర్తిస్తుంది. మరీ ముఖ్యంగా కెటిఆర్, హరీష్ రావులకు అచ్చుగుద్దినట్లుగా ఉంటుంది. మొగుణ్ణి కొట్టి మొగుసాలకు ఎక్కిందన్నది సామెత. చేసిన తప్పులన్నీ చేసి..ఇప్పుడు కాంగ్రెస్ మిదపడి ఏడుస్తున్నారు. పదేళ్ల పాపాల గురించి మాట్లాడరు. తమ పాలనలో అవినీతి వ్యవహారాల గురించి సమాధానం చెప్పరు.



# గురివింద సామెత చందంగా కెటిఆర్ వ్యవహారం !

తమ పాలనలో మల్లన్నసాగర్ రైతులు తిరగబడితే ఎందుకు కేసులు పెట్టారో చెప్పరు. ఖమ్మం జిల్లాలో రైతులపై ఎందుకు కాల్పులు జరిపారో..ఎందుకు బేడీలు వేశారో చెప్పరు. కాళేశ్వరం అవినీతిపైనా మాట్లాడారు. వికారబాద్ జిల్లాలో రైతులను రెచ్చగొట్టిన ఘటనకు సమాధానం చెప్పాలి. నిజానికి ఫార్మా కంపెనీల సృష్ట ప్రదాత కెటిఆర్. దానిని ఎవరూ కాదనలేరు. రైతుల భూములను అడ్డంగా లాక్కుని వ్యాపారం చేయడం ఎవరు చేసినా నిలదీయాల్సిందే. కానీ బిఆర్ఎస్ కాదు. అది ప్రజలకు వదిలేయాలి. అవినీతి నేతలు నీతులు వల్లించడం సరికాదు. ఎందుకంటే బిఆర్ఎస్ గురించి చెప్పుకుంటూ పోతే కోకొల్లలుగా అవినీతి కథలు ఉన్నాయి. కానీ ఎదురుదాడి చేయడం, గగ్గోలు పెట్టడం ద్వారా పదినెలల ప్రభుత్వంలో అవినీతి జరిగిందని అంటున్నారు. నిజంగానే అవినీతి జరిగితే బయటకు లాగుదాం. కానీ పదేళ్ల అవినీతి గురించి చర్చించకుండా..కేవలం పది నెల్లలోనే అవినీతి జరిగిందని చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తోంది. ముందుగా పదేళ్ల అవినీతిపై ఊరూవాడా చర్చిద్దాం. ఎవరెవరి భూములు పోయాయో, ధరణితో ఎంతమందిని మోసం చేశారో చర్చిద్దాం. అవినీతిపై చర్చలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి నేతలు ఎవరున్నా వదిలిపెట్టకుండా ర్చబండ ఏర్పాటు చేస్తే మంచిది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడం, ఆ తర్వాత పార్టీలోని కొందరు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరడం వంటి పరిణామాలతో సహజంగానే పార్టీలో కొంత నీరసం ఆవహించింది. ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెల్చుకోక పోవడం కూడా గులాబీ పార్టీకి రాజకీయంగా భారీ దెబ్బ పడింది. ఆ తర్వాత కొద్ది పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు పార్టీ మారడంతో కారు పార్టీలో నిస్తేజం నిండింది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ రాజకీయ మౌనం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష నేతగా చురుకుగా ఉండాల్సిన కెసిఆర్ ఇంటికే పరిమితం కావడం దారుణం కాక మరోటి కాదు. అధికారం లేకుంటే అసెంబ్లీలో అడుగు పెట్టమన్న రీతిలో కెసిఆర్, జగన్ తీరు ఉంది. ఈ క్రమంలో తమపై అవినీతి కేసుల దాడి పెరగడంతో ఆత్మరక్షణ కోసం బిఆర్ఎస్ విన్యాసాలు చేస్తోంది. ఎదురుదాడిని ఎంచుకుంది. ఇవన్నీ ప్రజలు నమ్ముతారని అనుకుంటే అవివేకం తప్ప మరోటి కాదు. ఇవన్నీ ఎక్కడ మెడకు చుట్టుకుంటాయో అన్న భయంతోనే కెటిఆర్ గత కొద్ది రోజులుగా దూకుడుగా వ్యవహరి స్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావులు ఇద్దరూ అధికార కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారు. అంశాలవారీగా కాంగ్రెస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేల చేరిక విషయంలో న్యాయస్థానంలో సవాల్ విసిరారు. గతంలో ఎమ్మెల్యేలను మరి గొర్రెల్లాగానే కొనుగోలు చేశారా అన్నది చెప్పాలి. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వరదలు, రైతుల రుణ మాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ ప్రక్షాళన,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వర్సెస్ ఎమ్మెల్యే అరికలపూడి గాంధీ సవాళ్ల వంటి అంశాలపై గగ్గోలు చేస్తున్నారు. ఇంత ప్రజాస్వామ్యయుతంగా మాట్లాడుతున్నారంటే అది రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిన స్వేచ్ఛ అని చెప్పక తప్పదు. గతంలో జర్నలిస్టులను మాట్లాడనీయలేదు. సోషల్ మీడియా వారిపైనా కేసులు పెట్టారు. వేధింపులు చేశారు. సిఎంను కలవకుండా చేశారు. మంత్రుల దగ్గరకు రాకుండా

కట్టడి చేశారు. ఇన్ని మాట్లాడుతున్న కెటిఆర్ తన హయాంలో జరిగిన అవినతి కేసుల గురించి ముందుగా సమాధానం చెప్పాలి. ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో విదేశీ కంపెనీకి అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ రూ.55 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని, ఈ కేసులో ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో కెటిఆర్‌ను ఎసిబి అరెస్టు చేస్తోందని కాంగ్రెస్ మంత్రులు గత కొద్ది రోజులుగా చెబుతున్నారు. అరెస్టుపై గవర్నర్ అనుమతి తీసుకున్నారని త్వరలోనే కేటీఆర్ అరెస్టు అవడం ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి కేటీఆర్ ఢిల్లీ యాత్ర అందరినీ ఆకర్షించింది. అరెస్టు నుండి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వ సాయం కోసమే ఢిల్లీ వెళ్లారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటన చేశారు. గతంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితకు బెయిల్ ఎలా వచ్చిందో కూడా తమ వద్ద ఆధారాలున్నాయని చెప్పడం గమనార్హం. ఇలా తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కిన సమయంలో కేటీఆర్ ఢిల్లీలో కాలుపెట్టడం మరింత సంచలనానికి దారి తీసింది. బిజెపితో బిఆర్ఎస్‌కు లోపాయకారి ఒప్పందం ఉందని అందరికీ తెలిసిదే. బీజేపీ నేతలతో మంతనాలు జరిపేందుకేనా అన్న ఊహాగానాలు చెలరేగాయి. ఈ క్రమంలో తెలంగాణలో తనపై వస్తున్న ఆరోపణల దృష్ట్యా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే విధంగా మంత్రి కేటీఆర్ అమృత్ టెండర్ల వ్యవహారన్ని తెరపైకి తెచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి అమృత్ పథకంలో స్కాంకు తెరలేపారని ఆరోపించారు. అమృత్ పథకంలో పనులకు గాను 8888 కోట్ల టెండర్లను పిలిచిన రేవంత్ రెడ్డి తన బావమరిది సృజన్ రెడ్డి కంపెనీ కట్టబెట్టారని కేంద్ర పురపాలక శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయనకు అందజేశారు. పార్లమెంట్ సమావేశాల్లోగా రేవంత్ సర్కార్ పై చర్యలు తీసుకోవాలని ఢిల్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా రెవెన్యూ మంత్రి పొంగులేటికి సంబంధించిన స్కాంలను బయటపెడతానని హెచ్చరించారు. తప్పులేదు. రేవంత్, పొంగులేటిలు తప్పు చేసివుంటే కోర్టుకీడ్చాల్సిందే. అందుకే అందిరి అవినీతిపైనా చర్చ జరగాలి. విచారణ జరగాలి. కేసులు వేయాలి. అందుకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు మాత్రమే పరిష్కారం చేయగలవు.

---

ఎడిటోరియల్



**అవినీతి వ్యవహారాల్లో కేంద్రం ఎప్పుడూ నిజాయితీగా వ్యవహరించడం లేదు. అవినీతి వచ్చిన సందర్భాల్లో విచారణలు జరగడం లేదు. అవినీతి నేతలను నిలదీయడం లేదు. కేసులు కూడా తెమలడం లేదు. కేవలం ఇడి, సిబిఐలు దాడులు చేయడం, జైళ్లకు పంపడం, విచారణలు సాగడం, బెయిళ్లు రావడం షరామామూలుగా మారింది. ఈ క్రమంలో దేశంలో రాజకీయ నేతలకు కేసుల భయం లేకుండా పోయింది.**

బిఆర్ఎస్ నేతల అవినీతి, జగన్ అవినీతిపైనా చర్యలు లేవు. ఇప్పుడు రేవంత్‌పైనా కెటిఆర్ ఆరోపణలు చేస్తున్నారు. అవినీతికి పాల్పడుతున్నారని, కాంగ్రెస్ కోసం ఎన్నికల ఖర్చును పంపుతున్నారని, రాహుల్‌కు కప్పం కడుతున్నారని ప్రధానంగా బిజెపి కూడా ఆరోపిస్తోంది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు జరుగుతున్న సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఢిల్లీ వేదికగా ఆరోపణలు చేయడం వెనక కాంగ్రెస్‌ను దెబ్బకొట్టడం ద్వారా బిజెపికి మేలు చేస్తున్నారా అన్న చర్చ సాగుతోంది. ఇటీవలే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన పథకాలపైన మాట్లాడి అక్కడి ఓటర్లను ప్రభావింత చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్ ఢిల్లీ వెళ్లి మరీ కాంగ్రెస్ సర్కార్ ను, రేవంత్ తీరును గట్టిగా విమర్శిస్తూ మాట్లాడటం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే అమృత్ పథకంలో అవినీతికి తెరలేపారని చెప్పే ప్రయత్నం చేయడం, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు, ఏకంగా రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ లో ఫార్మా కంపెనీకి తన స్వంత అల్లుడి కోసం భూములు కట్టబెడుతున్నారని అందులో భాగంగా అక్కడి ప్రజలు తిరగబడ్డారని ఢిల్లీ పర్యటనలో చెప్పే ప్రయత్నం చేశారు. అటు బీజేపీకి- ఇటు బీఆర్ఎస్ కు ఉమ్మడి శత్రువు కాంగ్రెస్. ఈ

# అవినీతి వ్యవహారాల్లో కేంద్రం స్పందించేనా

నేపథ్యంలో కేటీఆర్ కామెంట్స్ ఎంతో కొంత బీజేపీకి లాభం చేకూర్చే అంశం అనే చెప్పాలి. ఇదంతా బిజెపితో కలిసి ప్లాన్ చేశారని రాజకీయంగా చర్చ సాగుతోంది. ఇది ఆ రెండు పార్టీల వ్యూహంలో భాగమా.. లేక తనపై ఆరోపణలు చేసినందుకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారా అన్నది మాత్రం ఇప్పటికిప్పుడు చెప్పలేకపోయినా రానున్న రోజుల్లో బీజేపీ- బీఆర్ఎస్ దోస్తానా బయటపడనుంది. ప్రస్తుతం కేటీఆర్ ఢిల్లీ యాత్ర మాత్రం రాజకీయ వర్గాల్లో తీవ్రమైన చర్చకు దారి తీసిందనడంలో మాత్రం ఎలాంటి సందేహం లేదు.

తెలంగాణలో జరిగిన అమృత టెండర్ల స్కాంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కి తెలంగాణ ఏటీఎంలా మారిందని ఆరోపించిన ఆయన... తెలంగాణలో జరుగుతున్న అవినీతిపైన స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతి గురించి మహారాష్ట్ర ఎన్నికల్లో మాట్లాడడం కాదని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్ఆర్ టాక్స్ ఆరోపణలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆధారాలతో సహా తెలంగాణ అమృత్ టెండర్లలో అవినీతిపైన ఫిర్యాదు చేశామని ప్రధానమంత్రి స్పందిస్తారో లేదో చూడాల్సి ఉంది. నరేంద్ర మోడీ, బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలు నిజమే అయితే అమృత్ టెండర్లలలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇది బిజెపి చిత్తశుద్ధికి ఒక పరీక్ష అని గుర్తించాలి. అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి, మంత్రుల కుటుంబ సభ్యులకు టెండర్లు ఇచ్చారని కేటీఆర్ ఆరోపణ. రూ. 8888 కోట్లపైగా టెండర్లు ప్రభుత్వం పిలిచిందని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ అవినీతిపై చర్యలకు దిగితే గతంలో కాళేశ్వరం ఎటిఎం అన్న ప్రధాని మోడీ బిఆర్ఎస్‌పైనా చర్యలు తసీఉకోవాల్సి ఉంటుంది. ఇది బిజెపి చేస్తేనే చిత్తశుద్దిగా కేంద్రం వ్యవహరించినట్లుగా చూడాలి. లేకుంటే లోపాయకారి వ్యవహారం ఉన్నట్లే. తెలంగాణలో జరుగుతున్న అనేక అవినీతి కార్యక్రమాలపై ఎండగడ తామన్న బిజెపికి ఇదో మంచి అవకాశం. ఎలాంటి అర్హతలు లేకున్నా టెండర్లు కట్టబెట్టారంటున్నారు కేటీఆర్. ఇందుకోసం అన్ని అర్హతలు ఉన్న ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీ ఉపయోగించారన్నారు. కానీ టెండర్లు గెలుచుకున్న కంపెనీ కేవలం 20 శాతం పనులనే చేస్తుందన్నారు. మిగిలింది అంతా కేవలం రెండు కోట్ల రూపాయల వార్షిక లాభం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీకీ ఇచ్చారని అంటున్నారు. ఈ మేరకు ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజికి సమాచారం ఇచ్చారన్నారు.

అమృత్ టెండర్లపైన కేంద్రమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు కేటీఆర్. తనపై ఎలాంటి కేసు పెట్టుకున్నా, విచారణలు చేసుకున్నా భయం లేదంటున్న కేటీఆర్ తనపై వచ్చిన ఆరోపణలపైనా విచారణ కోరాలి. తాను సుద్దపూసనని చెప్పడం సరికాదు.

---

(ఆధ్యాత్మిక చింతన)



## తిరుమలలో సామాన్యల దర్శనం కోసం చర్యలు

**నేగుగా కౌంటర్ల వద్ద టోకెన్లు ఇచ్చేలా నిర్ణయం**

తిరుమల,నవంబర్13(ఆర్ఎన్ఎ): తిరుమలలో భక్తులకు సులభ దర్శనం కోసం అధికారులు కృషి చేస్తున్నారు. దర్శనం కోసం నేరుగా వచ్చే భక్తులకు వేంకటేశ్వరుడి దర్శన టికెట్ల కేటాయింపు పక్రియను మరింత సులభతరం చేసినట్లు టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. గోకులం సమావేశ మందిరం వెనుక వైపు దర్శన టికెట్ల నూతన కౌంటర్ ను ఆయన బుధవారం ఉదయం ప్రారంభించారు. కౌంటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వయంగా యాత్రికుల వద్ద వివరాలు తీసుకుని మొదటి టికెట్ ను కేటాయించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మీడియాతో మాట్లాడుతూ ?. గతంలో ఉన్న వేంకటేశ్వరుడి కౌంటర్ క్యూలైన్లలో వర్షం పడినప్పుడు యాత్రికులు ఇబ్బంది పడటాన్ని గుర్తించి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టికెట్లు పొందవచ్చని పేర్కొన్నారు. రోజుకు 900 టికెట్లను ఆఫ్ లైన్ ద్వారా కేటాయిస్తున్నట్లు తెలిపారు. గతంలో టికెట్ కేటాయింపునకు మూడు నుండి నాలుగు నిమిషాల సమయం పట్టేదనీ, ప్రస్తుతం ఒక నిమిషంలో టికెట్ కేటాయించేలా అప్లికేషన్ లో మార్పులు చేసినట్లు వెల్లడించారు. ఐదు కౌంటర్ల ద్వారా యాత్రికులు సులభతరంగా టికెట్లు కొనుగోలు చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సిఇ సత్య నారాయణ, డిప్యూటీ ఈవో రాజేంద్ర, వీజీవో సురేంద్ర, ఏఈవో కళష్ణయ్య, ఇతర అధికారులు పాల్గన్నారు.

---

## హోటళ్లలో మేయర్ ఆకస్మిక తనిఖీలు

**కుళ్లిన మాంసం వాడుతున్న మొఘల్ రెస్టారెంట్**

**మేయర్ ఆదేశాలతో రెస్టారెంట్‌ను క్లోజ్ చేసిన అధికారులు**



హైదరాబాద్‌లో పలు హోటళ్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీలు చేశారు. కుళ్లిన మాంసాన్ని గుర్తించి హోటల్ యజమానులకు చీవాట్లు పెట్టారు. ఖైరతాబాద్, లక్డీకపూల్ ఏరియాలోని హోటల్స్, రెస్టారెంట్లు, కిచెన్లలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఖైరతాబాద్‌లోని మొఘల్ రెస్టారెంట్లో ఆహార పదార్థాల తయారినీ తనిఖీ చేసిన మేయర్.. కిచెన్ పూర్తిగా అపరిశుభ్రంగా ఉండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పక్కనే వంట చేస్తుండటం గమనించిన మేయర్.. రెస్టారెంట్ ఓనర్‌పై సీరియస్ అయ్యారు. కుళ్లిపోయిన నాన్ వెజ్ వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు.. మేయర్ ఆదేశాల మేరకు మొఘల్ రెస్టారెంట్‌ను క్లోజ్ చేశారు. రెస్టారెంట్‌ను సీజ్ చేసిన అధికారులు కిచెన్‌లో ఫుడ్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపారు. కల్తీ ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా మేయర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు.

---

## కొడంగల్ అభివృద్ధికి మోకాలడ్డు

**లగచర్లలో దాడి వెనక కుట్ర.. సిఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి**

లగచర్ల ఘటన దురదృష్టకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు, కొండగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. 50 సంవత్సరాలుగా వెనకబడిన కొండగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సీఎం పరితపిస్తుంటే బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు అడ్డుపడుతున్నారని తిరుపతి రెడ్డి ఆరోపించారు. నియోజకవర్గం అభివృద్ధి కాకుండా ఆ పార్టీ నేతలంతా శాయశక్తులా పని చేస్తున్నారని మండిపడ్డారు. కొంతమంది చిల్లర, మల్లర మూకలను రప్పించి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని తిరుపతి రెడ్డి ధ్వజమెత్తారు. కొడంగల్ నియోజకవర్గాన్ని ఇప్పుడు అభివృద్ధి చేసుకోకపోతే జీవితంలో ఎప్పటికీ అభివృద్ధి చేసుకోలేమని తిరుపతి రెడ్డి చెప్పారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారులపై మె?న్న జరిగిన దాడిలో ఎంత మంది ఉన్నారో వారందరిపై విచారణ జరిపి కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూములు కోల్పోతున్న రైతులు పరిహారం కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి, కలెక్టర్ ప్రతీక్ జైన్ లేదా తమకు చెప్పుకోవాలని కోరారు. అల్లరి మూకలతో అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే నష్టపోయేది కొడంగల్ ప్రజలేనని ఆయన ఉద్ఘాటించారు. ఇప్పుడు వచ్చిన అవకాశం మళ్లీమళ్లీ రాదని తెలిపారు. కేటీఆర్, హరీశ్ రావు, నరేందర్ రెడ్డిలు అమాయక యవతను మద్యానికి బానిసలుగా చేశారని, వారిని రెచ్చగొట్టి గొడవలు సృష్టిస్తున్నారని తిరుపతి రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మోసపూరిత మాటలు నమ్మి యువకులు మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. గొడవలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రైతులను ఒప్పించి, మెప్పించి, వాళ్ల అంగీకారంతో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తామని తిరుపతి రెడ్డి తేల్చి చెప్పారు.

# మామిడి రైతుల సమస్యలు పరిష్కరిస్తాం






## రైతులకు కనీస వసతుల కల్పనకు చర్యలు

### మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

**(క్రైమ్ మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి ):** మామిడి సీజన్లో మార్కెట్ కి వచ్చే రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు ..గురువారం బాటసింగారం పండ్ల మార్కెట్ ను నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మామిడి రైతులు సందర్శించారు. ఈ సందర్భంగా మామిడి సీజన్ లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకు వచ్చారు . రైతులు ఎదుర్కొనే సమస్యలను పాలకవర్గం, అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తానని చిలుక మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం

## ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు,క్రైమ్ మిర్రర్:** బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం అని అన్నారు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు. స్థానిక గాంధీజీ విద్యాసంస్థలో నవంబర్ 14, జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా గురువారం జరిగిన బాలల దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం, శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచికగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవంలు జరుపుకుంటారని, అలాగే మనదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు, నెహ్రూ కు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారన్నారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రు అని ప్రేమగా పిలిచేవారన్నారు. భారత తపాలా శాఖ ప్రతి సంవత్సరం ఈరోజు తపాలా బిళ్ళను విడుదల చేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఎంతో ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాధిస్తారన్నారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో



ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయ కుమారి, తరుణ్ మాస్టర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## మణికొండ రెడ్డి ఫౌండేషన్ కార్తీకమాస ఆత్మీయ సమ్మేళనం-2024

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలసరి కార్యవర్గ సమావేశాన్ని నరేందర్‌రెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మణికొండ రెడ్డి ఫౌండేషన్ కార్తీకమాస ఆత్మీయ సమ్మేళనం%-%2024 నిర్వహించేందుకు తీర్మాణించారు. కార్తీకమాసం సహపంక్తి వనభోజనంలో భాగంగా కార్తీక మాస ఆత్మీయ సమ్మేళనం%-%2024 ఈ నెల 24వ తేదీన నార్సింగిలోని కేవీఎంఆర్ ప్రైమ్ గార్డెన్‌లో చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిశ్రీకాంత్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, శరత్‌రెడ్డి, రమణారెడ్డి, బాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉత్తంకుమార్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, లవన్‌కుమార్‌రెడ్డి, సైదిరెడ్డి, శైలజారెడ్డి, ప్రియారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఐటీ కళాశాలను సందర్శించిన జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు



**గండిపేట్(క్రైం మిర్రర్):** గండిపేట్‌లోని ఎంజీఐటీ కళాశాలను జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు గురువారం సందర్శించారు. విజ్ఞాన్ జ్యోతి ప్రోగ్రామ్‌లో భాగడంగా ఈ విజ్ఞాన, సాంకేతికత రంగాలలో విద్యార్థులను ప్రోత్సహించడానికి, కెరీర్లను మెరుగు పర్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన శాస్త్ర సాంకేతిక శాఖ ద్వారా ప్రారంభించడం జరిగిందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో అమ్మాయిలను సాధికారులుగా చేయాలని లక్ష్యంగా నగర్ కర్నూల్ జవహర్ నవోదయ విద్యాలయం నుంచి 50 మంది విద్యార్థులు, మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎంజీఐటీని సందర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ జ్యోతి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంజుల, ఎంజీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ రవిచంద్ర, డాక్టర్ బాలారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## నేటి బాలలే రేపటి పౌరులు

### మణికొండ మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): నేడి బాలలే రేపటి పౌరులని మణికొండ మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ధశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి హజరై ఆయన మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులని, విద్యార్థులు బాగా చదువుకోని తల్లిదండ్రులుకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎస్ఏ జనరల్ నాలెడ్‌లో ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వాయు కాలుష్య నివారణకు మన వంతు సాయం చేద్దాం : నాగ నందీశ్వర్ రెడ్డి




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ గ్రామానికి చెందిన నాగ నందీశ్వర్ రెడ్డి ఢిల్లీలో పని నిమిత్తం వెళ్లి అక్కడ వాయు కాలుష్యాన్ని చూసి కాలుష్య నివారణకు నా తరపున ఏదో ఒకటి చేయాలని ఎలక్ట్రిక్ బైక్ లను నిరుపేదలైన సెక్యూరిటీ గార్డుకు అందించి పొల్యూషన్ లేని ఢిల్లీని చూడాలని, హైదరాబాదులో కూడా రోజురోజుకి వాయు కాలుష్యం ఎక్కువగా పెరుగుతుందని కాలుష్యాన్ని కట్టడి చేయడానికి డబ్బున్న ప్రముఖులు ముందుకు వచ్చి పెట్రోలు వాహనాలకు బదులు ఎలక్ట్రిక్ వెహికల్స్ తమ దగ్గర ఉన్న సెక్యూరిటీ గార్డ్స్కి డ్రైవర్స్ కి ఇవ్వడం వలన వారికి ఆర్థిక ఇబ్బందులు తప్పడమే కాకుండా వాయు కాలుష్యాన్ని కూడా తగ్గించిన వారవుతారని మీడియాతో తెలిపారు.

## న్యూమెనియా ఈ పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యుమోనియా వ్యాధిపై హెల్త్ స్టాఫ్ విద్యాధికారిణి ఆశ్రిత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ న్యుమోనియా వ్యాధికి సంబంధించిన పీసివి వ్యాక్సిన్ ను ఆరు వారాలకు మొదటి డోసు 14 వారాలకు రెండవ డోసు,9వ నెలకు బూస్టర్ డోసు వ్యాక్సిన్ ను వేయించుకుంటే పిల్లలందరు న్యుమోనియా వ్యాధి రక్షణ ఉంటుంది తెలిపారు ఈనాడు కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ తారమ్మ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## సన్ షైన్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం, ఫుడ్ కార్నివాల్



**చండూరు, క్రైమ్ మిర్రర్:** భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చండూర్ సన్ షైన్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నెహ్రూ చిత్రపటానికి పూలమాలను అలంకరించి ఘనంగా నిర్వహించారు. పౌష్టికాహార లోపం వల్ల చిన్నారులలో ఎదుగుదల తక్కువగా ఉండడం మొదలగు వాటి గురించి తెలియజేస్తూ బాలల దినోత్సవం సందర్భంగా పౌష్టిక ఆహారం గురించి తెలియజేయడం కొరకు పాఠశాలలో విద్యార్థుల చేత చేయించిన వంటల గురించి వివరిస్తూ వాటిని ఏ విధంగా ఎంత మోతాదులో స్వీకరించాలో తెలియజేస్తూ ఫుడ్ కార్నివాల్ ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ షోలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. సాంస్కృతి కార్యక్రమాలలో భాగంగా చిన్నారులు నృత్య ప్రదర్శనల ద్వారా విద్యార్థులను అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ నెహ్రూ గారికి పిల్లలు అంటే ఆమెతో ఇష్టమని అందుకే వారి జయంతి సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా ఈరోజు నిర్వహించినటువంటి ఫుడ్ కార్నివాల్ ద్వారా పిల్లల్లో పౌష్టిక ఆహారం గురించి తెలియజేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని తెలియజేశారు. ఫాన్సీ డ్రెస్ షోలో అలరించిన విద్యార్థులను మరియు నృత్య ప్రదర్శన ద్వారా అలరించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోడి సుష్మ , రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 శుక్రవారం 15-11-2024

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్ మోటర్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చెందుయాదవ్లు డిమాండ్ చేశారు. ఆరాంఘర్ చౌరస్తాలో గురువారం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హజరైన జిల్లా అధ్యక్షులు నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చెందుయాదవ్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం కింద ఫ్రీ బస్సులు ఏర్పాటు చేయడంతో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో తెలిపినట్లు ప్రతి ఆటో డ్రైవర్కు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వమే ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా ఆటో డ్రైవర్లు ప్రమాదంలో చనిపోతే ఆరు లక్షల రూపాయలు అదేవిధంగా సాధారణ మరణం చెందితే 1.30 లక్షలు ఇవ్వాలన్నారు. ఆటో డ్రైవర్లు 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఐదు వేల ఫించన్ ఇవ్వాలన్నారు. ఆటోలకు ప్రభుత్వే ఫ్రీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. అదే విధంగా యాక్సిడెంటల్ భీమా 10 లక్షల వరకు పెంచాలన్నారు. సాధారణ మరణాలకు కూడా అమలు చేయాలన్నారు. 2019 మోటర్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంజి, మహేష్యాదవ్, నిరంజన్, లక్ష్మారెడ్డి, బాల్రాజు, వీరబాబు, నర్సింహ్మా, పాషా, అంజిరెడ్డి, భాషా, ఆర్.శ్రీనివాస్, రవీందర్రెడ్డి, రమణారెడ్డి, రాజు, మాధవులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులు తమ విధులను శ్రద్ధగా నిర్వహించాలి

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర



గండిపేట్(క్రైం మిర్రర్): పారిశుధ్య కార్మికులు తమ విధులను శ్రద్ధగా నిర్వహించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర అన్నారు. గురువారం ఉదయం కాళీమందిర్ మెయిన్రోడ్డు, డాన్బాస్కో స్కూల్, చేవెళ్ల రోడ్డుపై జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు తమ విధులను నిర్వహించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్మికులు అండగా తాను ఉన్నానని సమస్యలు ఉంటే తెలపాలన్నారు. విధులను శ్రద్ధతో చేపట్టాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేకు ప్రజలు సహకరించాలి



గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్చంద్ర అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎన్యుమరేటర్ల ప్రక్రియను గురువారం కమీషనర్ శరత్చంద్ర పరిశీలించారు. కార్పొరేషన్ పరిదిలోని 5వ డివిజన్ సాయిరాంనగర్, 14వ డివిజన్ గిరిధారి, 16వ డివిజన్ లక్ష్మినగర్ కాలనీలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కౌన్సిలర్ ఆలస్యం నవీన్కుమార్ను సన్మానించిన జయశంకర్ పార్కు సభ్యులు





**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల అవసరాలను తెలుసుకోని వాటికి అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నానని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆలస్యం నవీన్కుమార్ తెలిపారు. మున్సిపాలిటీలోని అల్కాపూర్లోని జయశంకర్ పార్కులో అభివృద్ధి పనులను చేయించారు. పార్కులో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కు పరిసర ప్రాంతాల్లో లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నాన్నారు. వాకిం%వ% చేసేందుకు, బ్యాడ్మింట్ ఆడుకునేందుకు చిమ్మ చీకటి అలము ఉంటుందన్నారు. దీంతో సమస్యను గ్రహించిన విద్యుత్ శక్తి పోలీలు పెట్టంచామన్నారు. ఈ సందర్భంగా దరిమిల్లా శ్రీనివాస్రావు, ఆనంద్రావు, హరినాథ్రెడ్డి, రమేష్, దేవేందర్రెడ్డి, రాజు, గోపాల్రావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తు నవీన్కుమార్ను హృదయపూర్వకంగా అభినందించి సన్మానించారు.



## హైదర్ గూడ పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ భూమి పూజ

గండిపేట్(క్రైం మిర్రర్): అత్తాపూర్ డివిజన్ హైదర్ గూడా లోని శ్రీ పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ భూమి పూజా కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. వేధపండితుల మంత్రోచరణల మధ్య దేవాలయ పునర్నిర్మాణ పూజలు నిర్వహించారు. చారిత్రాత్మకమైన పోచమ్మ దేవాలయాన్ని అధునాతన పద్ధతిలో అభివృద్ధి పరుస్తున్నట్లు దేవాలయ కమిటి అధ్యక్షుడు సోమారం రాజ్కుమార్ సూచించారు. హెూమంతో పాటు వివిధ పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ పూజల్లో సోమారం రవీందర్, బాలసుబ్రహ్మణ్యం, గోదెల చంద్రయ్య, బాలమురళీకృష్ణ, శ్రీకాంత్, శ్రీనివాస్, కొత్తూరు మల్లేష్, చిత్తారీ, భాస్కర్, స్థానిక ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 14 :** నర్సింగ్ విద్యార్థుల వసతి సదుపాయాల ఏర్పాటుకు అనుకూలమైన భవనం పరిశీలించుటకు శ్రీ రామచంద్ర బాలికల పాఠశాల బిల్డింగు ను జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సందర్శించారు. ఇప్పుడున్న నర్సింగ్ కళాశాల భవనంలో విద్యార్థుల కు వసతి కల్పించుటకు సరిపోకపోవడంతో, విద్యార్థులకు సరిపడా వసతి కల్పించుటకు అనుకూలమైన భవనం ను అన్వేషించాలని కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ సందర్భంగా భాగంగా నర్సింగ్ విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారందరూ తల్లిదండ్రుల ఆశయాల మేరకు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలియజేశారు. ఏమైనా వారికి సంబంధించిన పుస్తకాలు కావాలంటే నేను ఏర్పాటు చేస్తానని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) విద్యా చందన, జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ మరియు నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధాతర్ పల్లి చేరువు వద్ద గంగమ్మ కు ప్రత్యేక పూజాలు నిర్వహించిన

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**భువనగిరి, నవంబర్ 14 (్రైకం ఎ్ ం మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం ధాతర్ పల్లి చెరువు నిండి అలుగుపారడం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గ్రామస్తులు, రైతులతో కలిసి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా యాదగిగుట్ట మండలం గొల్ల గుడిసెల వద్ద గొలుసుకట్టు కాల్వల మరమ్మతుల కోసం కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఓటిలను సందర్శించారు. తుర్కపల్లి మండలం వెంకటపూర్, మల్లాపూర్, సైదాపూర్. దిగువ ప్రాంతలకు వెళ్లే కాల్వను సందర్శించారు..



## మణికొండ మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఇంటింటి సర్వే

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర సర్వేను విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని మున్సిపల్ కమీషనర్ ప్రదీప్కుమార్ అన్నారు. సర్వేలో భాగంగా గురువారం క్రీనీస్ విల్లాలోని ఎంపీ రఘునందన్రావు, సినీనటుడు ఆర్యన్రాజేష్ ఇళ్లల్లో సర్వే చేశామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వేను చేపట్టి ప్రజల వివరాలను నమోదు చేస్తున్నామన్నారు. ప్రజలంతా ఈ సర్వేకు సహకరించాలని సూచించారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈఈఈపీసీ సర్వేపై రివ్యూ మీటింగ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పర్యిధిలో కొనసాగుతున్న ఎస్ఈఈఈపీసీ సర్వేపై చార్మీనార్ జోనల్ కమీషనర్ వెంకన్న గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్లో ఎస్ఈఈఈపీసీ సూపర్వైజర్లతో పలు విషయాలపై చర్చించారు. అలాగే పలు సూచనలు, సలహాలు అందజేశారు. సర్వే పూర్తి వివరాలను ప్రజల నుంచి అడిగి తీసుకోవాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న సర్వే




**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు సర్వేకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. గురువారం అత్తాపూర్, రాజేంద్రనగర్ డివిజన్లలో సర్వేను జీహెచ్ఎంసీ ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లతో కలిసి ఇంటింటికి తిరుగుతూ వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 14 :** పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ వి.పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఈ బాలల దినోత్సవం పిల్లలను ఉత్సాహపరచడానికి, వారిని గౌరవించటానికి అంకితం చేసిన రోజు. పిల్లలను ఎంతో ప్రేమించే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం ఈ బాలల దినోత్సవం మనమందరం వైభవంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున ప్రతి పిల్లలకు ప్రేమ, గౌరవం, వారు భవిష్యత్తులో ఎదగడానికి అవకాశాలు ఇవ్వాలని,వారి కలలను నిజం చేసేందుకు పెద్దలుగా మన వంతు సాయాన్ని చేయాలని,బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని,సమాజంలో పిల్లల ప్రాముఖ్యతను చెప్పే సందర్భమని,ఈ దేశ భవిష్యత్తు పిల్లలు మీదే ఆధారపడివుందని ఆయన అన్నారు. పిల్లలు వేరే వారితో పోల్చుకోకూడదని, ప్రతి పిల్లల్లో ఏదో ఒక నైపుణ్యం ఉంటుందని, వాటిని గుర్తించి ఆయా రంగాలలో అభివృద్ధి చెందటానికి తగిన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను తల్లిదండ్రులు వెలికి తీయాలని అన్నారు. మన జిల్లాలో ఎంతో నైపుణ్యం కలిగిన పిల్లలు ఉన్నారని, ఈమధ్య ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన ఆటల పోటీల్లో ఐటీడీఏ వారు ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్నారని, వారిని చూసినప్పుడు నాలో ఎంతో ప్రోత్సాహం కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన బాల్యంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల గురించిన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు. పిల్లలు స్వతంత్రంగా జీవించే విధంగా మనం అందరం చర్యలు చేపట్టాలని తెలిపారు. పెద్ద పెద్ద కోచింగ్ సెంటర్లలో చదివితేనే విజయం సాధిస్తాం అనేది అపోహ మాత్రమే అని దానికి ఉదాహరణ నేను అని కలెక్టర్ తెలిపారు. మనకు వున్నా సౌకర్యారాలను అందిపుచ్చుకొని విజయాలను సాధించాలన్నారు.ప్రస్తుతం గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయని, నెహ్రూ తన కూతురికి రాసిన లేఖలను చదవడం ద్వారా వారికి దేశం మీద ఉన్నటువంటి అభిమానం మరియు తనకున్న దేశభక్తి మనకు తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఒకప్పుడు వచ్చినటువంటి చందమామ కథలు, చంపక్ కథలు వంటి పుస్తకాలు ఇప్పుడు మనకు ఎక్కడ దొరకటం లేదని, కాబట్టి విద్యార్థినీ,విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లి మంచి పుస్తకాలను చదవటం ద్వారా మంచి జ్ఞానాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఐటీడీఏ మనోవికాస్ పాఠశాల అంగవైకల్యం కలిగిన విద్యార్థినిలు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జిల్లాలో వివిధ రంగాలలో ప్రావీణ్యం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు, పుస్తకాలు మరియు బహుమతులు అందించారు. బీఎస్సీ నర్సింగ్ చేయడానికి గాను తోటకూర రమేష్ (ఎన్నారై ) 1,00,000 చేసిన ఆర్థిక సహాయం చెక్కును కలెక్టర్ ద్వారా కుసుమ కుమారి విద్యార్థినికి అందించారు. అనంతరం ది ఇన్నర్ వరల్డ్ ఆఫ్ చిల్డ్రన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనినా, సి డబ్ల్యూ సి చైర్మన్ భారత రాణి, సి డబ్ల్యూ సి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, అంబేద్కర్, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిల్లలుమరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**వారోత్సవాలు ఉత్సాహ భరితంగా సాగాలి...**

**అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు**

**అభినందించిన కలెక్టర్**

**ఘనంగా జ్యోతి ప్రజ్వలన, చిత్రపటాలకు పూల మాలలు**



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 14 :** గ్రంధాలయాలు ప్రత్యక్ష దేవాలయాలని, ఆ దేవాలయాలపై ఆధారపడి చదువులు సాగించిన వారి జీవితాలు సుంధరమయంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా విచ్చేసిన ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత, గ్రంథాలయాల పితామహుడు ఎస్ఆర్ రంగరాజన్, చాచా నెహ్రు చిత్రపటాలకు పూల మాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞానభాండా గారాలని చెప్పారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారోత్సవాలు జరిపించుకోవడం అభినందనీయమని అన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ఉత్సాహ భరితమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల నుండి పెద్ద ఎత్తునచిన్నారులు హాజరు కావడం అభినందనీయమని, వారంతా పుస్తకాల విలువను తెలుసుకోవాలని, పుస్తక పఠనం ద్వారా జీవన విధానం, బ్రతుకు చిత్రం మారుతుందని చెప్పారు. చదువొక్కటే మనిషి మనుగడను మార్పు చేస్తుందని తెలిపారు. పుస్తకాల్లోని తెల్లని కాగితాల్లో ఉండే అక్షరాలను సాధారణంగా లెక్క పెట్టక, ఆకాశంలోని నక్షత్రాల వంటి వెలుగు చుక్కలుగా చూడాలని, ఆ అక్షర నక్షత్రాలే తలరాతలను మార్చి జీవితాలను వెలిగిస్తాయన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో గానీ ఓ మంచి పుస్తకం చదవడం వదులుకోవద్దని భావించాలని చెప్పారు. వారోత్సవాలను పురస్కరించుకుని వలు కార్యక్రమాలు రూపకల్పన చేశారని, వాటిని తూచా తప్పకుండా నిర్వహించి చిన్నారుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసి ప్రోత్సహించాలని, తద్వారా వారిలోని మేధాశక్తి పెంపొంది దేశానికి ఉపయోగపడటమే కాకుండా, సమాజ జాగృతి వరుస్తారని తెలిపారు. పిల్లలు చదువుల్లో పోటి తత్వం, ఆలోచన శక్తి పెరిగే విధంగా మార్పు తెచ్చేందుకు ఈ వేదిక ద్వారా ప్రయత్నించాలని సూచించారు. వారోత్సవాల నిర్వహణ ఏర్పాట్లు మంచిగా ఉన్నాయని, వేదికతో పాటు వీక్షకులకు అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు సిబ్బంది కృషి చేయడం అభినందనీయం అన్నారు. అనతరం వివిధ పాఠశాలల నుండి వచ్చిన చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనను చూసిన కలెక్టర్ వారిని అభినందిస్తూ ఆటోగ్రాఫ్ ఇచ్చారు. అంతా చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని ఆకాంక్షించారు. నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని, అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పరు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శేషాంజన స్వామి, గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జి మణి మృదుల, జిల్లాలోని గ్రంథపాలకులు మధు బాబు, వంశీ, జానీ, వాణి, రుక్మిణి, గీత తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన డాక్టర్ మచ్చ గోవర్ధన్ రావు

**చిన్ననాటి పరిచయ స్మృతులు**

**నెమరు వేసుకున్న ఇరువురు స్నేహితులు**

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 14 : వడ్డేపల్లి కి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మచ్చ గొవర్ధన్ రావు గురువారం నాడు మర్యాద పూర్వకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిశారు. ఆయనకు ముఖ్యమంత్రి తొ ఉన్న సాన్నిహిత్యాన్ని, స్నేహాన్ని గుర్తు చేసుకొని ఇరువురు నేతలు ఇతర నాయకులతొ కలిసి తేనేటి విందు లొ పాల్గొన్నారు. తమకు ఉన్న పరిచయాన్ని చిన్ననాటి స్మృతులను గుర్తు చేసుకున్నారు. కుటుంభ సభ్యులతో కలిసి కొంత సేపు సంతోషంగ గడిపారు.



## మాజీ ఎమ్మెల్యే చందర్ రావు షష్టి పూర్తి వేడుకలు





**మోతే (క్రైమ్ మిర్రర్):** కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు షష్టిపూర్తి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి పాల్గొని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో టీపీసీసీ డెలిగెట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మినారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు,మాజీ ఎంపీపీ ముప్పని ఆశ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ..

**అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న..**

**కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్..**



**నూతనకలల్(క్రైమ్ మిర్రర్):** అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని మండల కేంద్రానికి చెందిన నాగార్జున విద్యాసంస్థల అధినేత, కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమ్మడి నూతనకల్ మండలంలోని అన్ని రకాల మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మండల కాలం దీక్ష చేస్తున్న స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు.ఈ సందర్భంగా హరిహరసుతుడు అయ్యప్ప స్వామికి స్వాములచే ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు చూడి మధుసూదన్ రెడ్డి, తీగల శ్రీనివాసరెడ్డి,కళ్లెం శంభా రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి,బొడ్డుపల్లి అంజయ్య,కాముని కిరణ్, లింగాల రామచంద్రయ్య లింగాల వెంకన్న,గుణగంటి మల్లయ్య, నాగం సుధాకర్ రెడ్డి,కన్నె స్వాములు మారగాని రమేష్ గౌడ్,బొడ్డుపల్లి ఉదయ్ తదితర స్వాములు పాల్గొన్నారు.

## విశ్వకర్మలు రాజకీయంగా ఎదగాలి

**జాతీయ స్థాయిలో విశ్వకర్మ లీడర్ అవార్డు సాధించిన అందోజు శంకరాచారి**





**చౌటుప్పల్, నవంబర్ 14(క్రైమ్ మిర్రర్)::** వివిధ రంగాలలో విశిష్ట కృషి, సాధన చేసిన వ్యక్తులకు ఇచ్చే విశ్వకర్మ లీడర్ అవార్డు 2024 సంవత్సరం మునుగోడు నియోజకవర్గం బీ ఆర్ ఎస్ నాయకుడు అండోజు శంకరా చారి అందుకున్నారు. జాతీయ స్థాయిలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు ఇచ్చే ఈ అవార్డు బుధవారం దేశ రాజధాని ఢిల్లీ తెలంగాణ భవన్ లో అంబేద్కర్ ఆడిటోరియం లో జరిగింది. 17 రాష్ట్రాలకు చెందిన విశ్వకర్మ లు దాదాపు 46 మందికి ఈ పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదన చారి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బీసీ కులాల జేఏసీ చైర్మన్ కుండారం గణేష్ చారి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ విశ్వనాదుల పుష్పగిరి, మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమా చారి పాల్గొని ఈ పురస్కారాలను గ్రహీతలకు అందజేశారు.ఈ సందర్భంగా శంకరా చారి మాట్లాడుతూ విశ్వకర్మ లు రాజకీయంగా ఎదగవలసిన అవసరం ఉందని అన్నారు. మునుగోడు ఉపఎన్నికలో డా. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాకు సీటు ఇవ్వడం తెలిసిన దేశంలోని ప్రతీ విశ్వకర్మ గర్వపడ్డారన్నారు. తన ప్రచారం కోసం రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన విశ్వకర్మలకు ఈ వేదిక ద్వారా మరొక్కసారి కృతజ్ఞతలు తెలిపారు. మన పంచకులాలు ఐక్యంగా పోరాడి రాజకీయ వాటా సాధించాలని పిలునిచ్చారు. తెలంగాణ లో ఇప్పుడు జరుగుతున్న కుల గణనలో వృత్తి ప్రకారం కాకుండా కులం పేరులో విశ్వకర్మలుగా పేర్కొనవలేనని అన్నారు. రాజకీయాలు అంటే డబ్బే ముఖ్యం కాదని అవగాహనతో ప్రజల సమస్యలపై పోరాడి నాయకుడు కావాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో మన జాతి బిడ్డలు పెద్దఎత్తున పోటీ చేయాలని అన్నారు. తెలంగాణ లో విశ్వకర్మ ల ఉన్నతికి పోరాటం చేస్తున్న నాయకులను అభినందిస్తూ సాధించాల్సింది ఇంకా ఉన్నదని అన్నారు.ఈ వేడుకలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ( స్టాచ్యు ఆఫ్ యూనిటీ) విగ్రహ నిర్మాణ కర్త, అయోధ్య శ్రీ రామ పాదుకలు, యాదాద్రి ఆలయ ఘంటికలు తయారుచేసిన విశ్వకర్మ, డి ఆర్ డి ఎ శాస్త్రవేత్త, క్యాన్సర్ వైద్య నిపుణులు, ఇంకా పలు రంగాలలో సేవలందించిన విశిష్టులకు అవార్డులను అందజేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
బిజినెస్
8
శుక్రవారం
15-11-2024

# రింగుల జుట్టు సిన్నోడు డీజే రీమిక్స్ సాంగ్ ప్రోమో పోస్టర్ రిలీజ్...

## పోస్టర్ను ఆవిష్కరించిన స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ నిర్మాత ముసిని యశ్వంత్ నేత...

## స్నాపర్ మ్యూజిక్ ఛానల్ ను ఆదరించండి మరిన్ని పాటలు, స్టోరీస్ తో ముందుకొస్తా..

## యూట్యూబ్ ఫోక్ యాక్టర్ ముసిని అంజిబాబు దేవరకొండ...

## జగిత్యాల, కరీంనగర్ లోకేషన్లలో రెండు రోజులు పాట చిత్రీకరణ...

## ముసిని యశ్వంత్ లక్ష్మణ్ నేత....




**దేవరకొండ టౌన్ నవంబర్ 14 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి...:** గురువారం సాయంత్రం దేవరకొండ లో స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ నిర్మాత ముసిని యశ్వంత్ నేత రింగుల జుట్టు సిన్నోడు డీ జె వెర్షన్ పోస్టర్ ను రిలీజ్ చేశారు... ఈ సందర్భంగా ముసిని అంజిబాబు, యశ్వంత్ నేత లు మాట్లాడుతూ....

శుక్రవారం నవంబర్ 15 వ తేదీ ఉదయం రింగుల జుట్టు సిన్నోడు డిజె రీమిక్స్ సాంగ్ ప్రోమో యూట్యూబ్ లో అప్లోడ్ అవుతుందని ఈ పాట ను ప్రేక్షకులందరూ వీక్షించి, ఆదరించి విజయవంతం చేయాలని కోరారు...

అలాగే ఈ సంవత్సరం గత మార్చి నెలలో మా ఛానెల్ లోయూట్యూబ్ స్టార్ హీరోయిన్ లాస్య స్మైలీ, అంజిబాబు లు కలసి నటించి వచ్చిన రింగుల జుట్టు సిన్నోడు కాన్సెప్ట్ మెలోడీ పాటను వీక్షకులు ఎంతో ఆదరాభిమానాలతో ఆదరించి పాట ను విజయవంతం చేశారు




అదేవిధంగా ఈ నెల నవంబర్ మొదటి వారం లో జగిత్యాల, కరీంనగర్ పరిసర ప్రాంతాల లోకేషన్లలో రింగుల జుట్టు సిన్నోడు డీజే వర్షన్ పాటను రెండు రోజులు షూటింగ్ చేయడం జరిగిందని వివరాలు తెలియజేసారు .. ఈ పాట ను అంజిబాబు ఐడియాలజి కాన్సెప్ట్, అండ్ క్యాస్టింగ్ చేసి .. డీ జె పాటల స్పెషలిస్ట్ డీ జె లింగా మ్యూజిక్ మాయాజాలంతో, సింగర్ ప్రభ లిరిక్స్, న్యాలం మానస అద్దంకి శ్రీను సింగర్స్ లతో ... యూట్యూబ్ లో సెన్సేషనల్, ఫేమస్ కొరియోగ్రాఫర్ శేఖర్ వైరస్ (ఓ పిలగ వెంకటేష్ సాంగ్ కొరియోగ్రాఫర్ )కొరియోగ్రఫీలో తన డాన్స్ బృందం తో డైరెక్షన్ చేశారు. హరీష్ పటేల్ డిఓపి నేతృత్వంలో, రంగు అజయ్ డి ఐ కలర్ స్క్రీన్ ప్లే , మరియు జగిత్యాల కొమురవెల్లి చిరంజీవి ప్రొడక్షన్ మేనేజర్ గా ,దేవరకొండ జగన్ డాన్స్ మాస్టర్, చైతన్య కరాటే మాస్టర్ పర్యవేక్షణలో డీజే వర్షన్ పాటను రెండు రోజులు అత్యంత నూతన టెక్నాలజీలతో పాటను చిత్రీకరించారని, ఈ పాటలో హీరోయిన్ గా ఈటీవీ డి కంటెస్టెంట్ బిట్టు డాన్సర్, హీరోగా యూట్యూబ్ ఫోక్ యాక్టర్ ముసిని అంజిబాబు లు కలసి చాలా అద్భుతంగా నటించారని ఈ సందర్భంగా తెలిపారు..అలాగే ఈ పాట కు సహకారం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ ముసిని యశ్వంత్ లక్ష్మణ్ నేత, హీరో అంజిబాబు, పులిపాటి ధనంజి, జగన్ మాస్టర్, ధర్మారపు దేవేందర్, రెడ్డి శివ, యాక్టర్ అమితేష్, కొప్పోలు నిరంజన్, పిట్టల యాదయ్య, నేనావత్ లక్ష్మణ్ ఎండీ రహీం తదితరులు పాల్గొన్నారు..




# స్విగ్గీ 'లాభాల' డెలివరీ

## మెప్పించిన లిస్టింగ్

## తొలి రోజే షేరు 17% జంప్

ముంబై: ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ సంస్థ స్విగ్గీ షేరు లిస్టింగ్ రోజే ఇన్వెస్టర్లకు 17% లాభాలు డెలివరీ చేసింది. ఎన్ఎస్ఈలో ఇష్యూ ధర (రూ.390)తో పోలిస్తే 8% ప్రీమియంతో రూ.420 వద్ద లిస్టయ్యింది. నష్టాల మార్కెట్లో ఈ షేరుకు డిమాండ్ లభించింది. ఇంట్రాడేలో 19.50% పెరిగి రూ.466 వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి 17% లాభంతో రూ.456 వద్ద స్థిరపడింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.1.03 లక్షల కోట్లుగా నమోదైంది. ఐపీఓ లిస్టింగ్‌తో స్విగ్గీ కంపెనీలో 500 మంది ఉద్యోగులు కోటీశ్వరులయ్యారు. పబ్లిక్ ఇష్యూ కంటే ముందే స్విగ్గీ తన 5,000 మంది ఉద్యోగులకు ఎంప్లాయి స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్ (ఈ%-%సాప్స్) కింద పెద్ద మొత్తంలో షేర్లు కేటాయించింది. ఐపీఓ గరిష్ట ధర శ్రేణి రూ.390 ప్రకారం వీటి విలువ రూ.9,000 కోట్లుగా ఉంది. దలాల్ స్ట్రీట్‌లో షేరు రూ.420 వద్ద లిస్ట్ కావడంతో ఉద్యోగులకు కేటాయించిన షేర్ల విలువ అమాంతం పెరిగింది. దీంతో సుమారు 500 మంది ఉద్యోగులు ఒక్కొక్కరి దగ్గర షేర్ల విలువ రూ. కోటికి పైగా చేరింది.

స్విగ్గీ షేర్లు మార్కెట్లోకి లిస్ట్ కావడంపై జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ శుభాకాంక్షలు తెలిపారు. స్విగ్గీ, జొమాటోకు సంబంధించిన ఒక ఫొటోను 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేస్తూ 'నువ్వు, నేను ఈ అందమైన ప్రపంచంలో..' అంటూ రాసుకొచ్చారు.

# పోకర్ణ 440 కోట్లతో విస్తరణ




హైదరాబాద్, నవంబర్ 13: రాష్ట్రానికి చెందిన ప్రముఖ గ్రానైట్ ఉత్పత్తి సంస్థ పోకర్ణ ఇంజినీర్డ్ స్టోన్ లిమిటెడ్(పీఈఎస్ఎల్)..భారీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమవుతోంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని మేకగూడ వద్ద ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని పెంపొందించడంతోపాటు అడ్వాన్స్‌డ్ యూనిట్‌ను నెలకొల్పడానికి రూ.440 కోట్ల మేర పెట్టుబడి పెడుతున్నట్లు బుధవారం ప్రకటించింది.

# 8 కోట్లు దాటిన ఐటీఆర్ ఫైలింగ్




న్యూఢిల్లీ, నవంబర్ 13: దేశవ్యాప్తంగా పన్ను రిటర్ను దాఖలు చేసేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్నారు. 2024-25 అసెస్‌మెంట్ ఏడాదికిగాను 8 కోట్ల మంది ఐటీ రిటర్నులు దాఖలు చేశారని ఐటీ వర్గాలు వెల్లడించాయి. వీరిలో 74 శాతం మంది నూతన పన్ను విధానాన్ని ఎంచుకున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయంపై 8 కోట్ల మంది వ్యక్తిగతంగా ఐటీఆర్ దాఖలు చేశారని, వీరిలో 5.92 కోట్ల మంది నూతన పన్ను విధానాన్ని ఎంచుకున్నారని చెప్పారు.

ఇన్వీట్స్, రీట్స్‌కు సెబీ మినహాయింపులు

న్యూఢిల్లీ, నవంబర్ 13: నిర్దిష్ట లాక్-ఇన్, కేటాయింపు ఆంక్షల నుంచి ఇన్వీట్స్, రీట్స్‌కు బుధవారం మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ మినహాయింపునిచ్చింది. యూనిట్ బేస్డ్ ఎంప్లాయి బెనిఫిట్ పథకాల కింద ఎంప్లాయి బెనిఫిట్ ట్రస్ట్‌కు యూనిట్లను జారీ చేసేటప్పుడు ఈ మినహాయింపులు వర్తిస్తాయి. దీంతో ఉద్యోగులకు యూ నిట్ల పంపిణీ, సేకరణ సులభతరం కాగలదని భావిస్తున్నారు. కాగా, కమర్షియల్ రియల్ ఎస్టేట్ ఆప్షన్లలో నిధులను గుమ్మరించడానికి మదుపరులకు రీట్స్ కలిసొస్తాయి. అలాగే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆస్తుల పోర్ట్‌ఫోలియోల్లో పెట్టుబడుల అవకాశాన్ని ఇన్వీట్స్ కల్పిస్తాయి.




# గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి నిధుల జోరు

**అక్టోబర్‌లో రూ.1,961 కోట్ల పెట్టుబడులు**

న్యూఢిల్లీ: పెట్టుబడులు ఆకట్టుకోవడంలో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్(ఈటీఎఫ్ఎస్) దూసుకుపోతున్నాయి. గత నెలలోనూ ఏకంగా రూ.1,961 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. ప్రస్తుత పండుగ సీజన్‌లో బంగారం ధరలు భారీగా పుంజుకోవడం, అలాగే పెండ్లిళ్ల సీజన్ కూడా కావడంతో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి భారీగా పెట్టుబడులు వచ్చాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా(ఆంఫీ) తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వరుస నెలలతో పోలిస్తే 59 శాతం పెరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలలో వచ్చిన రూ.841 కోట్లతో పోలిస్తే రెండు రెట్లు పెరిగాయి. దీంతో గోల్డ్ ఫండ్స్‌లోకి వచ్చే పెట్టుబడులు 12 శాతం పెరిగి రూ.39,823 కోట్ల నుంచి రూ.44,545 కోట్లకు చేరుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను ఈ ఏడాది ఇప్పటి వరకు 75 బేసిస్ పాయింట్లు తగ్గించడం, డాలర్ మరింత బలోపేతం కావడం వంటి పరిణామాలతో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోయాయని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ రీసర్చ్ ఇండియా మేనేజర్ హిమాన్షు శ్రీవాత్సవ తెలిపారు.

- సెప్టెంబర్ నెలలో గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి రూ.1,233 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయి.
- ఆగస్టులో రూ.1,611 కోట్లు, జూలైలో రూ.1,337 కోట్లు, జూన్‌లో రూ.726 కోట్లు, మే నెలలో రూ.827 కోట్ల మేర వచ్చాయి.
- ఏప్రిల్ నెలలో గోల్డ్ ఈటీఎఫ్‌ల నుంచి రూ.396 కోట్ల పెట్టుబడులను తరలించుకుపోయారు.
- గోల్డ్ ఈటీఎఫ్‌లో సభ్యుల సంఖ్య 2 లక్షలు పెరిగి 57.11 లక్షల నుంచి 59.13 లక్షలకు పెరిగారు.
- 77 వేల దిగువకు బంగారం
- బంగారం ధరలు మరింత దిగాయి. హైదరాబాద్ 24 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.440 తగ్గి రూ.76,850కి దిగొచ్చింది.

# స్టాక్ మార్కెట్లకు ధరాఘాతం

## భారీగా నష్టపోయిన సూచీలు

## సెన్సెక్స్ 984, నిఫ్టీ 324 పాయింట్లు పతనం

## ఎగిసిన రిటైల్ ద్రవ్యోల్బణం ప్రభావం

## బ్యాంకింగ్, ఆటో షేర్లలో అమ్మకాల ఒత్తిడి

## లక్షల కోట్లలో ఆవిరైన మదుపరుల సంపద

ముంబై, నవంబర్ 13: దేశీయ స్టాక్ మార్కెట్లకు ధరాఘాతం తగిలింది. అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు ఏకంగా 14 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 6.21 శాతానికి చేరడంతో బుధవారం సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ప్రధానంగా బ్యాంకింగ్, ఆటో, క్యాపిటల్ గూడ్స్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి నమోదైంది. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) సూచీ సెన్సెక్స్ 984.23 పాయింట్లు లేదా 1.25 శాతం క్షీణించి 77,690.95 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,141.88 పాయింట్లు లేదా 1.45 శాతం పడిపోవడం గమనార్హం. దీంతో వరుసగా రెండోరోజూ సూచీ నష్టాలకే పరిమితమైనట్టైంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 324.40 పాయింట్లు లేదా 1.36 శాతం దిగజారి 23,559.05 వద్ద నిలిచింది. ఫలితంగా వరుసగా ఐదోరోజూ సూచీ పతనమైనట్టైంది. కాగా, తరలిపోతున్న విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

**రంగాలవారీగా..**

ఆర్థిక, ఆటో, రియల్టీ, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్, సర్వీసెస్, మెటల్, కమోడిటీస్ షేర్లు 3.23 శాతం నుంచి 2.45 శాతం మేర నష్టపోయాయి. సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ఇండ్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్,



హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు తీవ్రంగా క్షీణించాయి. బీఎస్ఈ మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలూ నిరాశపర్చాయి. 2.56 శాతం, 3.08 శాతం చొప్పున నష్టపోయాయి. కీలక ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, హాంకాంగ్ సూచీలు నష్టపోగా, చైనా మాత్రం లాభపడింది.

**రూ.13 లక్షల కోట్లు మాయం**

స్టాక్ మార్కెట్లలో రెండు రోజులుగా చోటుచేసుకున్న నష్టాలు.. మదుపరుల సంపదను పెద్ద ఎత్తునే మింగేశాయి. సెన్సెక్స్ వరుసగా రెండు రోజుల్లో 1,805.20 పాయింట్లు పడిపోయిన నేపథ్యంలో బీఎస్ఈలో నమోదైన సంస్థల మార్కెట్ విలువ రూ.13,07,898.47 కోట్లు హరించుకుపోయింది. దీంతో రూ.4,29,46,189.52 కోట్ల వద్ద స్థిరపడింది.

# ప్యాబ్ సిటీ భూ నిర్వసితులకు త్వరలోనే పరిష్కారం

### కల్లి బెల్లి మాటలు నమ్మకండి సమయం,డబ్బు వృథా చేసుకోకండి ు కె ఎల్ ఆర్

### రైతుల సమస్య తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సుముఖంగా ఉంది ుకేఎల్ఆర్

### కెఎల్ ఆర్ సమక్షంలో ప్యాబ్ సిటీ భూ నిర్వాసితుల సమస్య పరిష్కారం దిశగా అడుగులు

### కెఎల్ఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జన్నాయిగూడ భూ నిర్వసితులు



**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ, రావిరాల,జన్నాయిగూడ గ్రామ రెవెన్యూ పరిధిలో ప్యాబ్ సిటీలో భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం కోసం ఎదిరిచూస్తున్నారు. దాదాపు 20 సంవత్సరాల క్రితం రైతులు సాగు చేస్తున్న భూమిని అప్పటి ఏపీ ఐ ఐ సి స్వాధీనం చేసుకున్నది.అప్పటి నుండి రైతులు తమకు నష్టపరిహారం కావాలని సుదీర్ఘ పోరాటం చేయగా 2022 సంవత్సరంలో టీఆర్ఎస్ ప్రభుత్వము లో స్థానిక నాయకుల సమక్షంలో ప్యాబ్ సిటీ రైతులకు లే అవుట్ చేసి ప్లాట్లు ఇస్తామని చెప్పగా పలు కారణాల చేత సమస్య ముందుకు సాగకుండా సమస్య పరిష్కారం కాకుండా నిలిచిపోయింది.ఈ సమస్యను కె ఎల్ ఆర్ దృష్టికి తీసుకెళ్లిన రైతులకు సానుకూలంగా స్పందించిన కె ఎల్ ఆర్ కాస్తుదారులకు ఒక ఎక్కరానికి 150 గజాలు,సీలింగ్ పట్టాదారులకు 250 గజాలు,38ఈ పట్టాదారు లకు ఒక ఎక్కరానికి రైతులు సూచించిన విధంగా 600 గజాల ప్లాట్లు ఇప్పిస్తానని రైతులకు భరోసా కలిగించారు. అలాగే కొంతమంది రైతులకు వారి సాగుచేసిన భూమికి తగ్గట్టు ప్లాట్లు రాలేదు కావున వారి సమస్యను పరిష్కారం చేసి అతి త్వరలో అందరి సమక్షంలో ప్రభుత్వ అధికారుల చేత లేఅవుట్ చేసి దానిచుట్టు ప్రహారిగోడను నిర్మించి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారన్నారు.జన్నాయిగూడ గ్రామ సమస్య తీర్చడం కోసం ఇంతగా కృషి చేస్తున్న కేఎల్ఆర్ కు జన్నాయి గూడ గ్రామ రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోధ పాండురంగా రెడ్డి,గోదాసు నర్సింహ్మా,బోధ మాదవ రెడ్డి,పిట్టల యాదయ్య, బిక్షపతి, శ్రీశైలం,లక్ష్మయ్య,రాజు,రవి,అంజయ్య,జంగయ్య,నర్సింహ్మా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 23న మాల మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

### హాజరుకానున్న చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

### మాళ్లంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు , జిల్లా కోఆర్డినేటర్ ఏకుల రాజారావు ,



**దేవరకొండ టౌన్ నవంబర్ 14 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి..:** దేవరకొండ గురువారం పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ లో దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ బోయిని చంద్ర మౌళి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు హాజరై పాల్గొనిమాట్లాడుతూఈనెల 23న మాల మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జిల్లా కేంద్రంలోని సాగర్ రోడ్ లో జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో మాల మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ పాల్గొననున్నారు కావున దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి అన్ని గ్రామాల నుండి మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సుప్రీంకోర్టు ఏదైతే వర్గీకరణకు అనుకూలంగా ఆగస్టు నెలలో తీర్పు ఇచ్చిందో ఆ తీర్పును వ్యతిరేకిస్తూమాలలంతా ఏకమై ఉద్యమం చేయాలని ఈనెల 23 న శనివారం నల్లగొండలో మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం మాలలంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ ఆత్మీయసమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్ కరపత్రంను జిల్లా కోఆర్డినేటర్ బహుజన మేధావి డాక్టర్ ఏ కుల రాజారావు నియోజకవర్గ అధ్యక్షులు ఎకుల సురేష్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్లు చింతపల్లి బాలకృష్ణ, నామ చక్రవర్తి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నమల్ల అనిల్ తో కలిసి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి వాల్పోస్టర్ ఆవిష్కరించినారు ఈ కార్యక్రమంలో నల్లగొండ బిజెపి మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ , మాల మహానాడు జిల్లా నాయకులు వెనిగండ్ల ఎక్స్ ఎంపిటిసి చింతమల్ల వెంకన్న ప్రమీల, మాల మహానాడు సీనియర్ నాయకులు చింతమల్ల వెంకన్న, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ నల్లగొండ నియోజకవర్గం కన్వీనర్ అన్నిమల్ల లింగస్వామి, మండల కన్వీనర్లు కన్వీనర్లు చెన్నయ్య, నూనె ప్రసన్నకుమార్, అడ్వకేట్ సురేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..





## ఆకస్మిక తనిఖీలో జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

### మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా : ఎస్పీ

### కేసుల నియంత్రనాకై ప్రత్యేక చర్యలు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్:** మావోయిస్టుల కదలికలపై పటిష్ట నిఘా ఉండాలని, గంజాయిని పూర్తిస్థాయిలో అరికట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. గురువారం ఎస్పీ మహాదేవపూర్ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను పరిశీలించి, కేసుల స్థితి గతులు అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్లో సిబ్బంది పనితీరు, నమోదయ్యే కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల పనితీరు, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యల గురించి అడిగి తెలుసుకుని పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ మహాదేవ్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధి మహారాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నందున మావోయిస్టుల కదలికపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల భద్రతకై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాధితులు ఫిర్యాదు చేయగానే విచారణ జరిపి, న్యాయం చేయాలన్నారు.పోలీసులు క్రమశిక్షణగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని అన్నారు. ఆ తర్వాత అధికారులతో కలిసి పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్ మోహన్ రెడ్డి, సిఐ రామచంద్రరావు, ఎస్సై పవన్ కుమార్ మరియూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల సంపూర్ణ వికాసమే లక్ష్యం : లార్డ్స్ బీరప్ప




బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగపెట్లోని లార్డ్స్ పాఠశాలలో నెహ్రూ పుట్టినరోజు వేడుకలు, స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని విజేతలకు పతకాలు, అభినందన పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సంద్భంగా చైర్మన్ మాట్లాడుతూ లార్డ్స్ పాఠశాలలో కేవలం విద్యకే కాకుండా క్రీడలకు సైతం ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థి యొక్క సంపూర్ణ వికాసానికి సరియైన శిక్షణ ఇస్తున్నామన్నారు.వైస్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి యొక్క అంతర్గత నైపుణ్యాలను వెలికితీసి వారి పరిపూర్ణ వికాసాన్ని పెంపొందించడంలో లార్డ్స్ స్కూల్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఇటీవల పాఠశాల ప్రాంగణంలో విజయకేతనం ఎగరేసిన విద్యార్థులను అభినందిస్తూ పతకాలను అభినందన పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రణాళికతో చదివితే..విజయంమే...!

### ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదిగి జిల్లాకు మంచిపేరు తేవాలి...!

### విద్యార్థి దశ నుండి కష్టపడి చదివి నేను ఈ స్థాయిలో ఉన్నా...!

### ఘనంగా సంఘం లక్ష్మి బాయి గురుకుల పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు...!!

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** విద్యార్థి దశనుండే బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారం వికారాబాద్ పట్టణంలోని సంఘం లక్ష్మి బాయి గురుకుల పాఠశాల నందు ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు బ్యాండ్ మార్చ్ ఫాస్ట్ ద్వార కలెక్టర్ కు స్వాగతం పలికారు. పరిగి బాలసదన్ విద్యార్థినిలచే ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ%ౌ% జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు చాచా నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవం జరుపుకోవడం సంతోషకరం అన్నారు.చదువు అనేది మంచి అవకాశం, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. మీలాగే విద్యార్థి దశ నుండి కష్టపడి చదివి నేను ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి విద్యలో ముందంజలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, కాంతారావు, శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు..





## నూతన వధూవరులను ఆశీ ర్వదించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ....

కూకట్ పల్లి, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డ మిత్రుడు, కమిటీ సభ్యులు జి ప్రసాద్ కుమారుడు బాల రాఘవేందర్, జ్యోతి వివాహ శుభకార్యానికి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్, శ్రీకాంత్, పెద్ద భాస్కరరావు, కార్తీక్ రావు, రామచంద్రరావు, తాండవ కృష్ణ, శ్రీధర్, సూర్యనారాయణ, చంగల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, విద్యాసాగర్ తదితరులను పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## సమగ్ర ఇంటింటి సర్వే పరిశీలన

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంతో పాటు ఎడవల్లి గ్రామాలలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను మండల ప్రత్యేక అధికారి బాలు ఎంపీడీవో సునీత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర సర్వేలో ఫార్మేట్ లో నిర్దేశించిన ప్రతి అంశాన్ని పూర్తి చేయాలని,కుటుంబం యొక్క పూర్తి వివరాలు రాబట్టాలని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు నిర్వహించి మిల్లులకు పంపాలని ఆదేశించారు.



# పిల్లల హక్కులు సంక్షేమ విద్యను ప్రోత్సహించేది బాలల దినోత్సవం



## విద్యార్థి, విద్యార్థినులకు బాలల దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన దొడ్ల యువ నేత రామకృష్ణ గౌడ్

కూకట్ పల్లి, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఫేస్ 1 లో ఉన్న మండల ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలోనీ పిల్లలకు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పండ్లు, బిస్కెట్లు, స్టేషనరీ సామాన్లు అందించి పిల్లలందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పి, దేశం బాగుండాలన్న భవిష్యత్తు బాగుండాలన్న నేటి బాలల చేతుల్లోనే ఉంటుందన్న చాచా నెహ్రూ మాటలను ఆదర్శంగా తీసుకుంటూ బాల, బాలికలందరూ శ్రద్ధగా చదువుకుని అత్యుత్తమ శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, వెంకటేష్ గౌడ్, కుమారచారి, నరసింగరావు, రఘు, శాస్త్రి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మనం వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి పని, భావితరాలకు మార్గదర్శకం కావాలి....

### నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు...

### మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు



**కూకట్ పల్లి, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఖైత్లాపూర్ మండల ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి పని, భావితరాలకు మార్గదర్శకం కావాలని, ఒక చక్కని సమాజం దిశగా వారిని నడిపించాలని కోరారు. దేశ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేయాలని, బాగా చదువుకుని అత్యుత్తమ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిన్నారులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





## మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలి....

### ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని చాచా నెహ్రూ వ్యాఖ్యలను విద్యార్థులకు సూచించారు. మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలని ఆయన పేర్కొన్నారు. దేశాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులందరూ మంచి లక్ష్యాలతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ వంటి ఎందరో మహానీయుల త్యాగాలను పిల్లలకు వివరించారు. ప్రపంచంలో ఉత్తమ శక్తిగా ఎదిగే అవకాశం మన దేశానికే ఉందని అన్నారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనలను విద్యార్థుల అలవర్చుకోవాలని సూచించారు. అన్ని రంగాలలో, దేశ పురోగాభివృద్ధిలో బాలలు భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాలల దినోత్సవాన్ని పిల్లల హక్కులు, సంక్షేమం విద్యను ప్రోత్సహించడానికి అంకితం చేయబడిందని తెలిపారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరి కొండ వెంకన్న, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తరుణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ రిషికేష్, సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో "చిల్డ్రన్స్ ఫెస్ట్...

## భారతదేశపు మొదటి ప్రధానిగా నెహ్రూ చేసిన సేవలు మరువలేనివి...

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్



**కూకట్ పల్లి, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్):** చిల్డ్రన్స్ డే వేడుకలు జవహర్ బాల్ మంచి ఆధ్వర్యంలో కూకట్ పల్లి జె ఎన్ టి యు లో గురువారం ఘనంగా జరిగాయి దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14వ తేది, బాలల దినోత్సవం చిల్డ్రన్స్ ఫెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ 20వ శతాబ్దపు గొప్ప ఆలోచనాపరుడు, నిర్వహకుడు, రాజకీయవేత్త, రోల్ మోడల్ లో ఒకరైన భారతదేశ మొదటి ప్రధానమంత్రి నెహ్రూ ఒకరన్నారు. దేశంలో ఇటీవల కొందరు ప్రాంతం, మతం, కులం పేరుతో నెహ్రూ, గాంధీ లను మరుగును పరచాలని చూస్తున్నారని, కానీ అలా ఎన్నటికీ జరగదన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ నెహ్రూకు పిల్లల మీద ఉన్న ప్రేమతో ఆయన జన్మదిన చిల్డ్రన్స్ డే జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. దేశ స్వాతంత్ర సంగ్రామంలోనూ, మొదటి ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు సమాజానికి ఉందన్నారు. అనంతరం చిన్నారులు చేసిన కూచిపూడి నాట్యాలు, సాంప్రదాయ నృత్యాలు అహుతలను విశేషంగా అలరించారని రమేష్ విద్యార్థులను అభినందించారు. బాల్ మంచ్ పిల్లలలో ఉన్న పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకుని వారి ఆశయాలను చేరుకోవడానికి ప్రోత్సహిస్తుందన్నారు. అంతేకాకుండా పిల్లల మధ్య బంధాలను ప్రోత్సహించి ఆసక్తిగా మరియు సరదాగా నేర్చుకునేలా చేస్తుందన్నారు. ఈ ఫెస్ట్ కు జిల్లాలలో ఏర్పాటు చేసిన తిత్లి యూనిట్ల నుండి పిల్లలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గోపిశెట్టి రాఘవేందర్, కృష్ణ రాజ్ పుత్, సతీష్, నయీమ్, శివ చౌదరి, బచ్చు మళ్ళీ, వాసు, రమణ ,అస్లాం, అశోక్, సుధాకర్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు...



### నేటి బాలలే రేపటి పౌరులు... పులి శివకుమార్ గౌడ్..

**బాలానగర్, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్):** బాలానగర్ కాంగ్రెస్ నాయకుడు పులి శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భరత్ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని 'బాలల దినోత్సవ వేడుకలు హరిజనబస్తీ లో గాలా అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా శివ కుమార్ గౌడ్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి అంగన్వాడీ కేంద్రం పిల్లలతో కలిసి పూల మాల వేసి అయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పులి శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ భరత్ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టం కావునా ఆయన పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని ఆయన నమ్మాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి న్యాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలకు, పిల్లలు పూర్తిగా వికసించటానికి అవసరమైన సంరక్షణ, పోషణ అంగన్వాడీ కేంద్రాలలో ద్వారా అందిస్తోందన్నారు. బాలల దినోత్సవం అనేది పిల్లల అమాయకత్వం, ఉత్సుకత, శక్తి, ఉత్సాహాన్ని జరుపుకునే రోజు, కావునా బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, బాలల హక్కులు, వారి సంక్షేమం మరియు వారి భవిష్యత్తు భద్రతకై ఆలోచించడానికి మంచి సమయమని తెలిపారు. అనంతరణ పిల్లలకు గిఫ్ట్ బాక్సులు, చాక్లేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఎరుపుల లక్ష్మి, గీత, నివేదిత, మరియమ్మ, సదానంద్ గౌడ్, పులి శ్రీకాంత్ గౌడ్, రాము గౌడ్, దాండు రవి గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

GHMC
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.